సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు





# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 27 నవంబరు 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 275



జగన్ లాంటి అరాచకుడు వస్తాడని...

## అంబేద్కర్ ముందే ఊహించాడు!

- రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రంలో పరిపాలన
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న కళంకిత అధికారులు
- స్టేట్ టెర్రరిజంతో అరాచక, ఆటవిక పాలన
- 42నెలల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా 330 తీర్పులు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలి
- ప్రజాక్షేత్రంలోనే వైసిపి నేతలకు గుణపాఠం చెప్పండి
- ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి అందరూ కలసిరండి
- రాష్ట్ర ప్రజలకు చంద్రబాబునాయుడు బహిరంగ లేఖ

4



5

కోటంరెడ్డిపై

## డ్రగ్ మాఫియా దాడి!

కారుతో గుద్దించి పరారైన సైకో రాజశేఖర్‌రెడ్డి

వైసిపి సైకోల పనే: అచ్చెన్నాయుడు • ఫోన్‌లో చంద్రబాబు పరామర్శ

## బీసీ ద్రోహి జగన్‌రెడ్డి

- రూ.34 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లింపు
- బీసీల శవాలపైనే జగన్ కుటుంబ వైభోగం ప్రారంభం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

6






వైసిపి నేతల కమీషన్ల కక్కుర్తివల్లే...

## ఆక్వారంగంలో సంక్షోభం

- రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీమంత్రి సోమిరెడ్డి ధ్వజం
- చిల్లకూరులో ఇదేం ఖర్మ ఆక్వారైతాంగానికి సదస్సు

5లో

# మహాపురుషుడి మైలురాళ్లు




## తమిళనాట విజయకేతనం

అన్న ఎన్.టి.ఆర్.
మొట్టమొదటిసారి
శ్రీరాముని పాత్రలో నటించిన
తమిళ సినిమా
"సంపూర్ణ రామాయణం"
264 రోజులు విజయవంతంగా
ప్రదర్శించబడినది.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్లు

ప్రభుత్వాసుపత్రుల్లో
పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ
రోజుకొక రంగు,
దుప్పటి మార్చే కార్యక్రమం
ప్రవేశపెట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


మానవసేవా పరమార్థాన్ని
ఆ దైవం నాకు
ప్రబోధించిన రోజే
నా జీవితాన్ని
తెలుగుజాతికి
అంకితం చేశాను
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
139
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
సుపరిపాలన
ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేస్తాం. పరిపాలన ప్రజల దగ్గరకు తీసుకువెళ్ళేందుకు చర్యలు చేపడతాం.
నేడు
కొత్త జిల్లాల పేరుతో
ప్రాంతాల మధ్య చిచ్చు -
ప్రజలకు ప్రయోజనం శూన్యం
- కుర్చీలు కూడా లేని
కార్యాలయాలు
పరిపాలన గాలికి - జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి

## జగన్ లాంటి అరాచకుడు వస్తాడని...

# అంబేద్కర్ ముందే ఊహించాడు!



- రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రంలో పరిపాలన
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న కళంకిత అధికారులు
- స్టేట్ టెర్రరిజంతో అరాచక, ఆటవిక పాలన
- 42నెలల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా 330 తీర్పులు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలి
- ప్రజాక్షేత్రంలోనే వైసిపి నేతలకు గుణపాఠం చెప్పండి
- ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి అందరూ కలసిరండి
- రాష్ట్ర ప్రజలకు చంద్రబాబునాయుడు బహిరంగ లేఖ

### అందరికీ నమస్కారం....

ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు. ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ, సమన్యాయం అందించే ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగం మనది. ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ రూపకర్తల ఆశయాల అమలు కు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంకల్పం తీసుకుందాం. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితుల నేపథ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రప్రజలకు ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను.

"రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే పాలకుడు చెడ్డవాడు అయితే అది చెడ్డ ఫలితాలనే ఇస్తుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదైనా దాన్ని అమలు చేసే పాలకుడు మంచివాడు అయితే అది మంచి ఫలితాలు ఇస్తుంది" అని డా.బి.ఆర్. అంబేడ్కర్ 1949లో రాజ్యాంగ సభలో అభిప్రాయ పడ్డారు. ఆయన నాడు చేసిన వ్యాఖ్యలు జగన్ రెడ్డి లాంటి చెడ్డ పాలకులు భవిష్యత్తు లో వస్తారని ముందే ఊహించి చెప్పి ఉంటారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన జరుగు తోంది. అధికారంలో ఉన్నామని, తామేం చేసినా చెల్లుతుందనే అహంకారంతో వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగ విలువల్ని పాటించడంలేదు.

రాజ్యాంగ నియమాలను తుంగలో తొక్కుతూ ప్రజల ప్రజాస్వామ్య దేశంలో నియంతృత్వ పోకడలతో జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో రాష్ట్రంలో ఆరాచక, ఆటవిక పాలన సాగుతోంది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించినా...పాలకులు, పాలనను విమర్శించినా ప్రజలు, రాజకీయ పార్టీలపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారు. ప్రజా సమస్య లపై రాజకీయ పక్షాలు నిరసనలు తెలిపే హక్కు కూడా లేదన్నట్లు అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయా లపై ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలియజేసే హక్కును హరిస్తున్నారు. కొంతమంది కళంకిత అధికారులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ తాము ప్రజలకు జవాబుదారీ అనే విషయాన్ని మరచిపోయారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించే చట్టసభలను దూషణలకు, అసత్యాలకు వేదికగా చేశారు. చట్టసభల గౌరవాన్ని తగ్గించారు. ప్రతిపక్షాలనే కాకుండా మీడియా, న్యాయ వ్యవస్థలపైనా దాడికి దిగుతున్నారు. న్యాయమూర్తులపై ఆరోపణలు చేసే స్థితికి వైసీపీ నాయకులు తెగించారు. అలాంటివారిని వైసీపీ ప్రభుత్వ పెద్దలే రక్షించి, ప్రోత్సహించే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియాను సైతం చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు రాజద్రోహం వంటి కేసులు పెడుతున్నారు. మీడియా ఛానళ్ల ప్రసారాలు నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

రాష్ట్రంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలపై దాడులు పెరిగిపోయాయి. బడుగు, బలహీన వర్గాలపై శిరోముండనాలు, హత్యాయత్నాలు, అక్రమ కేసులు నాటి నాజీ పాలనను గుర్తుకు తెస్తున్నాయి. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ను నర్సీపట్నంలో ఎలా వేధించి చంపేశారో... న్యాయం అడిగిన అబ్దుల్ సలాంను నంద్యాలలో ఎలా బలితీసుకున్నారో... తమను ప్రశ్నించిన సొంత పార్టీ లోక్‌సభ సభ్యుడు రఘురామకృష్ణంరాజును అక్రమ కేసులతో కస్టడీలో ఎలా చిత్రహింసలకు గురిచేశారో మీరంతా చూశారు. 42 నెలల్లో ప్రభుత్వ విధానాలకు సంబంధించి దాదాపు 330 పైగా కేసుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు రావడం ప్రజా వ్యతిరేక పాలనకు అద్దం పడుతోంది.

వందల సంఖ్యలో కోర్టు ధిక్కార పిటిషన్లు గాడి తప్పిన పాలనకు నిదర్శనం. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా పలువురు అధికారులు కోర్టు బోనులో నుంచోవాల్సిన దుస్థితి గతంలో ఎప్పుడూ లేదు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా లక్షల కోట్ల అప్పులు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. రాష్ట్ర భవిష్యత్‌కు ఇది అత్యంత ప్రమాదకరం, గొడ్డలిపెట్టు. ఇలా అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం నాశనం చేసింది. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో దేశంలోనే ముందున్న రాష్ట్రం ఇప్పుడు ఎందుకు ఇలా అయిపోయింది... ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి? ప్రజలంతా ఆలోచన చేయాలి.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా తాము చెప్పిందే రాజ్యాంగం అనే గర్వంతో విర్రవీగుతున్న వైసీపీ నేతలను ప్రజాక్షేత్రంలో శిక్షించి ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలి. లేకపోతే వైసీపీ శ్రేణుల ఆకృత్యాలు మీ ఇంటిని చుట్టుముడతాయి. దుర్మార్గులు మీ ఆస్తులను చెరబడతారు. మీ ప్రాణాలకు ముప్పు తీసుకువస్తారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ వ్యతిరేక పాలనపై ప్రజలందరూ ఏకమై రాజ్యాంగ విలువల్ని కాపాడుకోవాలి. లేకుంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమవుతుంది. భారత రాజ్యాంగం అత్యున్నతమైనది. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కోసం ప్రతిపక్షపార్టీగా మేము చేసే పోరాటానికి ప్రజలంతా కలిసి రావాలని భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పిలుపునిస్తున్నాం.

*ధన్యవాదములతో...*

మీ

నారా చంద్రబాబునాయుడు

# కోటంరెడ్డిపై డ్రగ్ మాఫియా దాడి!

## కారుతో గుద్దించి పరారైన సైకో రాజశేఖర్‌రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం), నవంబర్ 26: నెల్లూరు సిటీ టిడిపి ఇన్ చార్జి కోటంరెడ్డి శ్రీనివారెడ్డిపై డ్రగ్ మాఫియా దాడికి తెగబడింది. గత కొద్దిరోజులుగా కోటంరెడ్డి డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా గళం విన్పిస్తున్న నేపథ్యంలో తాజాగా దాడి జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. పెద్దగా వివాదమేమి లేకుండా కోటంరెడ్డి కుమారుడు రితిక్ స్నేహితుడు రాజశేఖర్‌రెడ్డి రెచ్చిపోయి ఒక్కసారిగా కారుతో దాడికి తెగబడ్డాడు. సైకో రాజశేఖర్‌రెడ్డి కారుతో గుద్దించడంతో కోటంరెడ్డి కాలు విరిగింది. డ్రగ్స్, గంజాయి బానిస అయిన రాజశేఖర్ రెడ్డిని వైసిపి నేతలే రెచ్చగొట్టి పంపి ఉంటారని టిడిపి నేతలు అనుమానిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు నెల్లూరు అపోలో హాస్పటల్‌కు తరలించారు. విషయం తెలిసిన వెంటనే నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హుటాహుటిన అపోలో హాస్పటల్‌కు చేరుకొని కోటంరెడ్డిని పరామర్శించారు.

### వైసిపి సైకోల పనే: అచ్చెన్నాయుడు

సైకో సీఎం జగన్ రెడ్డి పాలనలో సైకోలు స్వైరవిహారం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ధ్వజమెత్తారు. టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిపై సైకో రాజశేఖర్ రెడ్డి దాడిని తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు కిరాయి మూకలతో కుమ్మక్కయి టిడిపి నేతలపై దాడులు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ నెల్లూరులో గంజాయి, బ్లేడ్ సంస్కృతికి తెరలేపారు, కోటం రెడ్డిపై దాడి చేసిన వారిని, చేయించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### ఫోన్‌లో చంద్రబాబు పరామర్శ

టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిపై సైకో దాడిచేసి గాయపర్చిన విషయం తెలిసిన వెంటనే టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు స్పందించారు.

వెంటనే కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి కోటంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మెరుగైన వైద్యసేవలు అందించాల్సిందిగా అపోలో వైద్యులకు సూచించారు. శ్రీనివాసులరెడ్డిని కారుతో ఢీకొట్టిన ఘటనను ఖండించిన చంద్రబాబునాయుడు ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని పార్టీ యావత్తు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



# వైసిపి నేతల కమీషన్ల కక్కుర్తివల్లే ఆక్వారంగంలో సంక్షోభం

## రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీమంత్రి సోమిరెడ్డి ధ్వజం ◆ చిల్లకూరులో ఇదేం ఖర్మ ఆక్వారైతాంగానికి సదస్సు

గూడూరు (చైతన్యరథం), నవంబర్ 26: ఆక్వారైతులు ముడిసరుకుగా ఉపయోగించి సీడ్, ఫీడ్ లలో కూడా వైసిపి నేతలు కమీషన్ల కోసం కక్కుర్తి పడటం వల్లే రాష్ట్రంలో ఆక్వారంగం సంక్షోభం కూరుకుపోయిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని చిల్లకూరు గ్రామంలోని కన్నెగంటి ఆక్వా ఫీడ్స్ లో గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన ఇదేం ఖర్మ ఆక్వా రైతులకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, సోమిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ లలో మాదిరిగానే ఆక్వారైతులనుంచి కమీషన్లు ఆశించడం నీచమని అన్నారు.



తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ... అక్వా కల్చర్ ద్వారా దేశానికి వేలకోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం సమకూరుతోందని తెలిపారు. ఆక్వా జోన్ నాన్ ఆక్వా జోన్ గా విభజించడానికి ఏదేమైనా రియల్ ఎస్టేట్ వ్యాపారమా అని ప్రశ్నించారు. ముందు ఆక్వా రైతులకు కరెంట్ కోతలు ఎత్తేయలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి భూమిని నమ్ముకున్న రైతు కన్నీరు పెడుతూనే ఉన్నారని అన్నారు. ఆక్వారైతులు మట్టిని బాగుచేసి, నాణ్యమైన సీడ్స్, ఫీడ్స్ వేసి వాతావరణ సమస్యలను అధిగమించి పంటలు పండిస్తున్నారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ధరల విషయంలో విషయంలో అబద్ధాలు చెబుతోందని, వరి రైతులకు క్వింటాలుకు 1650 ఇస్తానని చెప్పి మాట తప్పిన విధంగానే ఇందులో కూడా మాట తప్పారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించి, మా తెలుగుతల్లి గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య నేతల ప్రసంగాల అనంతరం చిల్లకూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి కురుగోండ్ల రామకృష్ణ, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు రావూరి రాధాకృష్ణ నాయుడు, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు, తిరుపతి పార్లమెంట్, గూడూరు నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద పథకాలను రద్దు చేసిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డి

- రూ.34 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లింపు
- బీసీల శవాలపైనే జగన్ కుటుంబ వైభోగం ప్రారంభం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబరు 26(చైతన్యరథం):** టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమ పథకాలను రద్దు చేసి, రూ.34 వేల కోట్ల బీసీ నిధులను దారిమళ్లించిన జగన్ రెడ్డి బీసీ ద్రోహి అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మండి పడ్డారు. బీసీలను మరోసారి మోసం చేసేందుకు జగన్‌రెడ్డి ఈ రోజు వైసీపీ బీసీ మంత్రులు, నేతల సమావేశం జరిపి వారితో అబద్ధపు ప్రకటనలు చేయించారన్నారు. అన్ని వర్గాలకూ అమలు చేసిన పథకాలే బీసీలకు అందిస్తూ వాటినే ప్రత్యేక పథకాలుగా ప్రచారం చేస్తున్నారని శనివారం ఆయన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. మూడున్నరేళ్లలో రూ.34 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారితను మంటగలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదరణ పథకం రద్దు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16,800 రాజ్యాంగబద్ధ పదవు లను బీసీలకు దూరం చేశారని తెలిపారు. బీసీల అసైన్డ్ భూములు 8 వేల ఎకరాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. బీసీలకు విదేశీ విద్య, పెళ్లి కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేశారని, బీసీ భవన నిర్మాణాలు నిలిపేశారని మండిపడ్డారు. 26 మంది బీసీ నేతల్ని హత్య చేశారని నిప్పులు చెరిగారు. 650 మంది బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారన్నారు. బీసీ శవాలపైనే జగన్ రెడ్డి కుటుంబ వైభవం ప్రారంభమైందన్నారు. బీసీ వర్గానికి(చేనేత) చెందిన జింకా వెంకట నరసయ్యను జగన్ రెడ్డి తాత హత్య చేసి, ఆయన బైరైటీస్ గనిని దురాక్రమించుకున్నారని తెలిపారు. ఎన్ఎచ్‌డీపీ పథకాలను రద్దు చేసి చేనేత వర్గాల వారికి కేంద్ర సబ్సిడీలు దూరం చేశారని పేర్కొన్నారు. జీవో నెం.217తో మత్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లుగా పేరుకు ఇద్దరు బీసీలను పెట్టి, వారిని నియంత్రించడానికి రిమోట్ కంట్రోల్‌గా తన సొంతవర్గం నేతలను నియమించారని వివరించారు. 56 కార్పొరేషన్లు పెట్టి వాటికి నిధులు ఇవ్వలేదని, బీసీ మంత్రులను డమ్మీల ను చేసి మొత్తం జగన్‌రెడ్డే అధికారం చెలాయిస్తు న్నారని విమర్శించారు. సామాజిక న్యాయానికి ఇలా తూట్లు పొడుస్తుంటే బీసీ మంత్రులు నిలదీయలేని దుస్థితిలో ఉన్నారని తెలిపారు. దారిమళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే విడుదల చేయాలని, రద్దు చేసిన బీసీ రిజర్వేషన్లు, ఆదరణ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని కింజారపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# ఏపీలో కొత్త పథకం 'జగనన్న అన్యమత ప్రచారం'

- విశాఖలో పోలీసుల చలాన్ల మీద అన్యమత ప్రచారమేంటి?
- పరమత సహనం లేని వ్యక్తి పరిపాలనకు అనర్హుడు
- టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండీ రాకేష్



**అమరావతి, నవంబరు 26(చైతన్యరథం):** ఏపీలో కొత్తపథకం 'జగనన్న అన్యమత ప్రచారం' మొదలు పెట్టారని తెలుగుదేశంపార్టీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండీ రాకేష్ మండిపడ్డారు. విశాఖలో పోలీసుల చలాన్ల మీద అన్యమత ప్రచారమేంటని శని వారం ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పరమత సహనం లేని వ్యక్తి పరిపాలనకు అనర్హుడన్నారు. జగన్‌రెడ్డి పాలన హిందూ సమాజానికి అంధకారమే మిగిల్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. వినాయక చవితి మండపాలు పెట్టుకోవడానికి, దుర్గాష్టమి నిర్వహణకు అనుమతులు తీసుకో వాలనే ఆంక్షలు విధించడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జగన్‌రెడ్డి తన సంకుచిత మనస్తత్వంతో ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగలను కూడా కొన్నివర్గాలు, వ్యక్తులకే పరిమితం చేశాడని మండిపడ్డారు.

జగన్ రెడ్డి అధికారంలోకివచ్చీరాగానే ప్రపంచ ప్రఖ్యాత పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలని చిన్నచూపు చూశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాలవేళ సతీసమేతంగా స్వామి వారికి వస్త్రాలు సమర్పించాలన్న సంప్రదాయానికి తిలోదకా లిచ్చాడని దుయ్యబట్టారు. అన్యమత ప్రచారంలో పాల్గొనే వై.వి.సుబ్బారెడ్డిని టీటీడీ ఛైర్మన్ ను చేసి, వెంకన్నభక్తుల మనోభావాల్ని మంటగలిపాడన్నారు. ఈ విధంగా తన మతమేగొప్ప, ఇతర మతాలు పనికి రానివన్నట్లు పరమత సహనం లేకుండా ప్రదర్శిస్తున్న వ్యక్తి ప్రజల్ని పాలించడానికి ముమ్మాటికీ అనర్హుడని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో తిరుమల క్షేత్రంలో అన్యమతార్భాటం పతాకస్థాయికి చేరిందని తెలిపారు. గతంలో ఇలాగే అన్యమత ప్రచారం జరిగినప్పటికీ, సదరు ఘటనలపై నేటికీ వైసీపీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి నిందితుల్ని శిక్షించకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున క్రైస్తవ మిషనరీలు నిర్వహించడం తోపాటు బలవంతంగా మతమార్పిడు లు జరుగుతు న్నాయని వివరించారు. ఏ2, ఆయన కుటుంబం మిషనరీల ముసుగులో బలవంతంగా మతమార్పిడులు చేస్తున్నా, జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటం హిందువుల్ని అవమా నించడం కాదా అని దూండీ రాకేష్ ప్రశ్నించారు.



# జగన్‌తో చెప్పి రోడ్ల గుంటలు పూడ్చండి

**విజయసాయికి అయ్యన్నపాత్రుడు స్ట్రాంగ్ కౌంటర్**

**అమరావతి, నవంబరు 26(చైతన్యరథం):** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు శనివారం ట్విటర్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న నేషనల్ హైవేలపైనే రోడ్డు ప్రమాదాలు, మరణాలు అంటూ విజయసాయిరెడ్డి పెట్టిన ట్వీట్ కు ఆయన స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి నీతులు చెప్పడం పక్కనెట్టి ముందు మీ జగన్‌కు చెప్పి రోడ్లపై గుంటలు పూడ్చించమని సలహా ఇచ్చారు. జగన్ రెడ్డి గుంటల రోడ్డు పథకానికి 10 నెలల్లో 5,831 మంది ప్రాణాలు కోల్పోయా రని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# రాష్ట్రం వినాశనానికే వైసీపీ పెట్టిన జగన్‌రెడ్డి

- తోపుదుర్తి చందుపై చర్యలు తీసుకోవాలి
- డీజీపీకి చందు బూతుపురాణం కనిపించలేదా?
- చందుపై సుమోటోగా కేసు పెట్టి అరెస్ట్ చేయాలి
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య



**అమరావతి, నవంబరు 26(చైతన్యరథం):** జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని పెట్టింది రాష్ట్ర వినాశనానికేనని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా సభ్యత, సంస్కారాలకు తిలోదకాలిచ్చి, రాక్షస నడక నడుస్తున్న పార్టీ అని జగన్ రెడ్డి వైఖరిని, ఆ పార్టీ వారిని చూస్తే అర్థమవుతోంది. అశ్లీలత, అసభ్యతల కలబోతతో వైసీపీ నేతలు బూతుల పురాణం వల్లేవేస్తున్నారు. తన పార్టీ ద్వారా జగన్ ఇన్నేళ్లలో ప్రజలకు ఏం సందేశం ఇచ్చాడు? బూతులు తిట్టించడం తప్ప. రాక్షస నడక నడుస్తున్న పార్టీ వైసీపీ.

## జగన్మోహన్ రెడ్డి అసమర్థుడు

పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్‌రెడ్డి అసమర్థ నాయకుడనే చెప్పాలి. అసమర్థుడు, చేతగానివాడు కాబట్టే 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని, తండ్రి వయస్సున్న వ్యక్తిని,40ఏళ్ల సుదీర్ఘరాజకీయ అనుభవమున్న మనిషిని, ఆయన కుమారుడు లోకేష్, కుటుంబ సభ్యుల్ని ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సోదరుడు చందు ఇష్టానుసారం దూషించినా చర్యలు తీసుకోలేకపోతున్నాడు. పార్టీని కంట్రోల్ చేసి, సరైనరీతిలో నడపలేకపోతున్నాడు. పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ జగన్‌కు లేకపోవడం వల్లే,వైసీపీ నేతలు బరితెగించి, ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. జగన్మోహన్‌రెడ్డే తనపార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

## తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడు మనిషా? పశువా?

రాప్తాడు వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి చందు పశువుకంటే హీనంగా మాట్లాడాడు. అసలు అతను మనిషా? లేక పశువా? పశువులు కూడా సిగ్గుపడేలా ఆ భాష ఉంది. అలా మాట్లాడిన వ్యక్తిని వెంటనేపార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా, జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అతను మాట్లాడిన మాటల్ని ప్రజల చెవులు భరించలేవు. సభ్యత, సంస్కారం ఉన్న వారు ఎవరైనా ఆ మాటలు వింటే గుండెలు బాదుకుంటారు. రాష్ట్ర ప్రజలు ఆఘోరకలి చూసి, వినలేరనే ఎమ్మెల్యే సోదరుడి బూతుల వీడియోను చూపించడంలేదు.

## లోకేష్ మా టార్గెట్ అంటే లోకేష్‌ను చంపేస్తారా?

ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సోదరుడి అసభ్య భాషను జగన్మోహన్‌రెడ్డి సమర్థిస్తున్నాడా? అతని భాషను సమర్థిస్తున్నానని చెప్పేధైర్యం ముఖ్యమంత్రికి ఉందా? లేదు, ఎందుకంటే ఆయనొక పిరికి నాయకుడు. ప్రకాశ్‌రెడ్డి సోదరుడి భాష ఆసాంతం నేరంకాదా? దానిపై పోలీసులు కేసు నమోదుచేయరా? లోకేస్ మా టార్గెట్ అంటున్నారంటే, వారి ఉద్దేశం లోకేశ్‌ను చంపేస్తామనా? లోకేశ్‌ను చంపేస్తామంటున్న పశుప్రాయులది అసలు మానవజన్మేనా? లోకేష్‌బాబు పేరుచెబితే ఎందుకు కొంతమంది వైసీపీ నేతల దుస్తులు తడుస్తున్నాయి? మీ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు భయపడే స్థితిలో లోకేష్ లేడు. ఆ కుర్రాడు చాలా రాటుదేలిపోయాడని తెలుసుకోండి.

జాకీ కంపెనీ పారిపోవడానికి రాప్తాడు ఎమ్మెల్యే కారణమని పత్రికల్లో వార్త వస్తే, దానిపై చట్టపరంగా ముందుకెళ్లాలి గానీ, అందరినీ తిడతారా? వార్త రాశారని చెప్పి ఒక పత్రికాధిపతిని, పోయిన కంపెనీ గురించి మాట్లాడరని చంద్రబాబుని, ఆయన కుటుంబాన్ని బూతులు తిడతారా?

## ఎమ్మెల్యే సోదరుడి తక్షణమే అరెస్టు చేయాలి

తోపుదుర్తి చందు వ్యాఖ్యలపై డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఎందుకని సుమోటోగా కేసు నమోదుచేయలేదు?. ఎంపీని కూడా కాళ్లు విరగ్గొట్టే పోలీస్‌శాఖ, ఎమ్మెల్యే సోదరుడిని ఎందుకు ఉపేక్షిస్తోంది? డీజీపీ తక్షణమే ప్రకాష్‌రెడ్డి సోదరుడిపై కేసుపెట్టి, అరెస్ట్‌చేసి, బహిరంగ ప్రకటన చేయాలి.

అతనిలానే టీడీపీ వారు ఎవరైనా మాట్లాడి ఉంటే, రాజేంద్రనాథ్‌రెడ్డి ఊరుకునే వాడా? తోపుదుర్తి సోదరుడి లాంటి వారిని ఉపేక్షిస్తే, పోలీసులు భవిష్యత్‌లో బాధపడకతప్పదు. జగన్ ప్రతి పక్ష నేతగా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబుని ఉద్దేశించి, "చంద్రబాబుని చెప్పుతోకొట్టాలి, నడిరోడ్డుపై కాల్చిచంపాలి, బంగాళాఖాతంలో కలిపేయాలి, గ్రామాల్లో తిరిగితే చంద్రబాబుని రాళ్లతో కొట్టండి,అవసరమైతే బాబుకాలర్ పట్టుకుంటా, బాబూ.. బావిలో దూకి చావు" అన్నాడు. అధినాయకుడు బరితెగించి మాట్లాడితే, అతని పార్టీ వారు అశ్లీలత, అసభ్యతతో మాట్లాడ కుండా నీతివాక్యాలు చెబుతారా? మేం కూడా అలా మాట్లాడగలం. కానీ, మా తల్లిదండ్రులు మమ్మల్ని సభ్యత, సంస్కారంతో మాట్లాడటం నేర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఖర్మ కాలే, జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. నిత్యం ఇలాంటి బూతులు, రోత నేతల పాలనను ప్రజలు చూడాల్సి వచ్చింద అని వర్ల రామయ్య అన్నారు.

# అంబేడ్కర్‌కు చంద్రబాబు నివాళి

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

**అమరావతి, నవంబరు 26 (చైతన్యరథం):** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు శనివారం తన నివాసంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పునాదులుగా రాజ్యాంగాన్ని నిర్మించారని చెప్పారు. "రాజ్యాంగం ఎంత మంచిదైన దాన్ని అమలు చేసే పాలకుడు చెడ్డవాడైతే అది చెడ్డ ఫలితాలనే ఇస్తుందని, రాజ్యాంగం ఎంతచెడ్డదైన దాన్ని అమలుచేసే పాలకుడు మంచివాడైతే అది మంచి ఫలితాలు ఇస్తుంది" అని డాక్టర్ అంబేడ్కర్ 1949లో రాజ్యాంగ సభలో చెప్పారని గుర్తుచేశారు. అంబేడ్కర్ నాడు చేసిన వ్యాఖ్యలు జగన్‌రెడ్డి లాంటి పాలకులు భవిష్యత్తులో వస్తారని ఊహించి చెప్పి ఉంటారన్నారు. వైసీపీ ప్రభుత్వంపై 4,800 కోర్టు దిక్కరణ కేసులు ఉన్నాయంటే జగన్‌మోహన్‌రెడ్డికి రాజ్యాంగంపై ఎంత గౌరవం ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం అమలవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత రైతులకు బేడీలు వేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దించితే గానీ రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలనకు తావుండదన్న అభి ప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.



ఈవేడుకలో శాసనమండలి సభ్యులు, పార్టీ కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికారప్రతినిధి గురజాల మాల్యాద్రి,శాస నమండలి మాజీసభ్యులు ఏ.ఎస్ రామ కృష్ణ, అధికార ప్రతినిధులు పిల్లి మాణిక్య రావు, సయ్యద్ రఫీ, ఎన్.ఆర్.ఐ. కో-ఆర్డి నేటర్ చప్పిడి రాజశేఖర్, విభిన్న ప్రతిభా వంతుల అధ్యక్షులు సునీల్, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, పార్టీనాయకులు దేవినేని శంకర్‌నాయుడు, మునిరత్నం నాయుడు, ఎన్.ఆర్.జి.ఎస్ వీరయ్య, హెచ్.ఆర్.డి సభ్యులు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ముతో జగన్ పుట్టిన రోజు వేడుకలేంటి రోజా?

- **రూ.2 కోట్లతో పుట్టినరోజు చేయడానికి ఏం ఊడబెరికాడు?**
- **తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత**



అమరావతి, నవంబరు 26(చైతన్యరథం): జగన్ రెడ్డి 51వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాడని పర్యాటక శాఖ మంత్రి రోజా తమ శాఖ పేరుతో చేస్తున్నడ్యాన్సులు, ఉత్సవాల పేరుతో రూ.2 కోట్ల ప్రజల సొమ్ము తగలేస్తున్న తీరు చూసి, ప్రజలంతా ఇదేంఖర్మరా మాకు అంటున్నారని తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత దుయ్యబట్టారు. జూమ్ సమావేశం ద్వారా శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి ఏం ఘనకార్యం చేశారని, రాష్ట్రానికి, ప్రజలకు ఏం ఊడబెరికాడని రోజా ఆయన పుట్టిన రోజు ఉత్సవాలు చేస్తోందో చెప్పాలి. ఏం ఊడబెరికాడని జనం సొమ్ము తగలేసిమరీ ఉత్సవాలు చేస్తున్నావు? పదో తరగతి ప్రశ్నపత్రాలు దొంగిలించాడనా? లేక 16 నెలలు జైల్లో చిప్పకూడు తినొచ్చాడనా? లేక బాబాయ్‌ని చంపి బాత్రూమ్ లో పడుకోబెట్టినందుకా? రాష్ట్రంలోని మహిళలు, యువతులు మాన, ప్రాణ భయంతో బిక్కుబిక్కు మంటున్నందుకు రోజా ఉత్సవాలు చేస్తున్నారా? తన నాయకుడికి డప్పు కొట్టి ఆయన మెప్పుపొందాలంటే రోజాసొంత సొమ్ముతో సంబరాలు చేస్తే ప్రజలు హర్షించేవారు. తన నియోజకవర్గంలో రోజా చీటి చిరిగిపోయినందునే జగన్ మెప్పుకోసం ఉత్సవాలపేరుతో డ్యాన్సులేస్తోంది.

**ఉద్యోగులకు జీతాల్లేవు... పుట్టిన రోజు స్వర్ణోత్సవాలా?**

పర్యాటక శాఖ ఉద్యోగులకు నెలనెలా జీతాలు లేక అల్లాడిపోతుంటే, ప్రజలసొమ్ముతో జగన్ రెడ్డి పుట్టినరోజు స్వర్ణోత్సవాలు చేయడమేంటి రోజా? మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, మంత్రి రోజా, హోం మంత్రి విజయవాడ నాగసాయి ఉదంతంపై డీజీపీకి ఎందుకు ఫిర్యాదు చేయలేదు? వైసీపీకి 151 స్థానాలిచ్చింది వారి సొమ్ముతో జల్సాలు, ఉత్సవాలు చేసుకోవడానికి కాదు. రాష్ట్రంలో పెద్ద అప్పుల అప్పారావు ఎవరంటే జగన్మోహన్‌రెడ్డే. ప్రజలకు ఏమైనా చేయమంటే డబ్బుల్లేవనే వ్యక్తి, తన పుట్టిన రోజుకి జనం సొమ్ము ఎలా తగలేస్తాడు? తన పాలనలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా ఉన్నారని జగన్ సిగ్గులేకుండా పుట్టిన రోజులు, ఉత్సవాలంటున్నాడు.

స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం మాదిరి, బతికున్న జగన్‌రెడ్డి పుట్టిన రోజుకి స్వర్ణోత్సవాలు నిర్వహించడం పిచ్చికాక మరేమిటి? జగన్ రెడ్డిపై ఆమెకు అంత ప్రేమే ఉంటే, నగరి నియోజకవర్గంలో ఆయన పుట్టినరోజు నిర్వహించి, ప్రజల మధ్యన స్టెప్పులేయాలి. రోజా విన్యాసాలు చూశాక, జనానికి ఏమిటి మాకీ ఖర్మ అనే పరిస్థితిరాక ఏమవుతుంది? పర్యాటక శాఖంటే పర్యాటకుల్ని ఆకర్షించి, తద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాభివృద్ధికి లేదా పర్యాటకాభివృద్ధికి కేటాయించాలి. మూడున్నరేళ్ల నుంచి పడుకున్న పర్యాటకశాఖ జగన్‌రెడ్డి పుట్టిన రోజు అనగానే నిద్రలేచింది. తమ రాష్ట్రంలో పర్యాటక శాఖ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, గొప్ప గొప్ప ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోలేని స్థితిలో మంత్రి రోజా ఉన్నారు.

**వైసీపీ మహిళా నేత వ్యభిచార కేంద్రాలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?**

వైసీపీ మహిళా నేత పరసా గురునాగసాయి విజయవాడలో వ్యభిచార కేంద్రాలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? మాట్లాడితే రోడ్లపైకొచ్చి దిష్టిబొమ్మలు తగలెట్టి, ధర్నాలు చేసే వైసీపీ మహిళా నేతలు నాగసాయి దిష్టిబొమ్మ ఎందుకు తగలేయడం లేదు? ఆమె బాగోతం రోజాకు, ఇతర మంత్రులకు తెలియదా? లేక తమపార్టీ మహిళ ఏంచేసినా తప్పు కాదని వదిలేశారా? ఏపీ పర్యాటకశాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులు, పర్యాటకుల ఆకర్షణ కోసం ప్రభుత్వంచేపట్టిన కారయక్రమా లేంటోకూడా రోజాకు తెలియదు. సులభ్ కాంప్లెక్స్‌లకు కూడా జగన్ పేరుపెట్టే దుస్థితికి వచ్చిన వైసీపీ నేతలు, ముందుముందు బ్రహ్మోత్సవాలకు కూడా జగన్‌పేరు పెట్టేలా ఉన్నారు.

ఎప్పుడు బయటకు వచ్చినా ప్రజలకు ముఖం కనిపించకుండా పరదాలు అడ్డుపెట్టుకొని బటన్లు నొక్కి వెళ్లిపోయే ముఖ్యమంత్రికి పుట్టిన రోజు సంబరాలు అవసరమా? రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, ఇలా అన్నివర్గాలు ఏమిటి మాకీఖర్మ అని బుర్రలు బాదుకుంటుంటే, 51 ఏళ్లు వచ్చాక జగన్ రెడ్డికి పుట్టినరోజు సంబరాలు కావాలా? సంబరాలు ఉత్సవాలు చేయించుకునే వాడికి, చేసేవాళ్లకు బుద్ధిలేదని తేలిపోయింది. తనకు పబ్లిసిటీ, ప్రమోషన్లు కావాలంటే రోజా మరలా జబర్దస్త్‌కు వెళ్లొచ్చు. అంతేగానీ జనం సొమ్ముతో తమనాయకుడి ఎంతగా లేపాలని చూసినా, ప్రజలు లేవలేని విధంగా ఆయన్ని కప్పెట్టేస్తారని రోజా తెలుసుకుంటే మంచిదని అనిత హితవు పలికారు

# 1న ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

## దెందులూరు నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభం

చింతలపూడి(జంగారెడ్డిగూడెం),నవంబర్ 26, (చైతన్యరథం): చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి పీతల సుజాత, ఏలూరు మాజీ పార్లమెంటు సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం టౌన్ మరియు రూరల్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ సభ్యులు, స్థానిక తెలుగు దేశంపార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జాతీయ తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో దెందులూరు నియోజకవర్గం విజయరాయిలో రాష్ట్రవ్యాప్తంగా వినూత్నంగా చేపట్టిన ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని 1వ తేదీన లాంఛనంగా ప్రారంభించనున్నారని అన్నారు. తెదెపా హయాంలో 72% పోలవరం పనులు పూర్తిచేస్తే ఈ ప్రభుత్వం కనీసం 2% పనులు పూర్తిచేయలేదు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి, ధాన్యం అమ్ముదామంటే కొనే నాథుడే లేడు ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి, మెట్టలో పామాయిల్ ధర సగానికి సగం పడిపోయింది ఆదుకునే నాథుడే లేడు ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి, ఈ ప్రభుత్వ హయాంలో ఆక్వారంగం అధిక విద్యుత్ ఛార్జీలతో కుదేలయింది ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ఎద్దేవాచేశారు.



# జగన్‌రెడ్డి రోడ్లపై తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయి

- రాష్ట్రాభివృద్ధిలో రోడ్ల పాత్ర ముఖ్యమంత్రికి తెలియకపోతే ఎలా?
- రోడ్లేసేవారికి డబ్బులివ్వకుండా ఉత్తుత్తి సమీక్షలుచేస్తే రోడ్లు ఎలా?
- రోడ్ల నిధులు, నిర్మాణం, రోడ్ల స్థితి గతులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి, నవంబరు 26(చైతన్యరథం): అధికారంలోకి వచ్చింది మొదలు జగన్‌రెడ్డి రోడ్ల నిర్మాణంపై ఉత్తుత్తి సమీక్షలు చేయడం తప్ప ఎక్కడా రోడ్లపై ఉన్న ఒక చిన్నగుంట కూడా పూడ్చలేదని తెలుగుదేశం అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా రాష్ట్ర రహదారులు, జిల్లాలను కలిపే రోడ్లు గజానికో గుంతతో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వంలో చలనం లేదు. ముఖ్యమంత్రి పీఠం ఎక్కినప్పటి నుంచీ రోడ్లు వేస్తున్నామంటూ జగన్‌రెడ్డి తేదీలు మార్చాడు తప్ప, ఎక్కడా చిన్న గుంట కూడా పూడ్చలేదు. రాష్ట్రంలోని రోడ్లు నరక కూపాల్లా మారి వేలాదిమందిని బలితీసుకుంటున్నాయి. ప్రభుత్వం లెక్కలోకి రాకుండా నిత్యంజరిగే రోడ్డు ప్రమాదాలు,మరణాలు కోకొల్లలు. రహదారులపై చేపలు పెంచే దుస్థితి ఉన్నా, ప్రజలు ఆగ్రహంతో రోడ్లపై వరినాట్లు వేస్తున్నా ప్రభుత్వంలో చలనంలేదు. గర్భిణులకు మార్గమధ్యంలోనే ప్రసవాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఎంతదారుణంగా ఉందో చెప్పాల్సిపనిలేదు. జగన్‌రెడ్డి ఒక్కసారి రాష్ట్ర రహదారులు, జిల్లా రోడ్లపై ప్రయాణిస్తే జనం బాధలు తెలుస్తాయి. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా,ఉత్తుత్తి సమీక్షలు చేస్తే రోడ్లుఎలా బాగుపడతాయో జగన్ సమాధానం చెప్పాలి. భార్యల మెడల్లోని పుస్తెలు తాకట్టుపెట్టే దీనస్థితిలో కాంట్రాక్టర్లుంటే రోడ్లు బాగుపడతాయా? పక్కరాష్ట్రాల నుంచి ప్రశాతంగా ప్రయాణంచేసిన వారు, ఏపీలోకి రాగానే ఎగిరెగిరిపడి, రక్తం కళ్లచూస్తున్నారు.

## జగన్ ప్రభుత్వం పోతేనే రోడ్లు బాగుపడతాయి

తాను, తన పార్టీ వారంతా ఇకపై రోడ్లమీదే ఉంటారన్న జగన్‌రెడ్డి, ఆపని ఎప్పుడుచేస్తాడా, తమ బాధలు ఎప్పుడు తెలుసుకుంటాడా అని జనం ఎదురు చూస్తున్నారు. రోడ్లపక్కన బారికేడ్లు ఏర్పాటుచేయడంలో చూపుతున్నశ్రద్ధలో సగమైనా ముఖ్యమంత్రి రోడ్లు వేయడంలో చూపాలి. జగన్ ప్రభుత్వం దిగిపోతేనే రాష్ట్రంలోని రోడ్లరూపురేఖలు మారతాయన్న విశ్వాసంతో ప్రజలున్నారు. చంద్రబాబుహయాంలో రూ. 4,500 కోట్లు రోడ్ల నిర్మాణానికి మంజూరైతే,జగన్‌రెడ్డి వచ్చాక రూ. 2,700 కోట్లతో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనుల్ని నిలిపివేయించాడు. న్యూడెవలప్ మెంట్ బ్యాంక్ రోడ్ల కోసం ఇచ్చిన నిధుల్ని కూడా దారిమళ్లించాడు. గ్రామాలరోడ్లను ఎక్కడికక్కడ స్థానికులే బాగుచేసుకుంటున్నా కూడా జగన్‌రెడ్డిలో చలనంలేదు. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో తన డబ్బుతో రోడ్లు వేయించారు. ప్రతిపక్ష నేతలు సరే, సొంత పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు మొత్తుకుంటున్నాకూడా జగన్‌రెడ్డి రోడ్ల గురించి పట్టించుకోవడంలేదు. రాష్ట్ర అభివృద్ధికి అత్యంతకీలకమైన రవాణా వ్యవస్థలో ప్రధాన భూమిక పోషించే రోడ్లు అధ్వానంగా ఉండటంతో పారిశ్రామిక రంగం కుదేలైంది. ఆర్టీసీ బస్సులు కూడా గుంటల దెబ్బకు అదుపుతప్పి ప్రజల ప్రాణాలు పోయేపరిస్థితి ఏర్పడింది.

## జగన్ రెడ్డి, మంత్రి ధర్మాన ఏం చేస్తున్నారు?

చంద్రబాబు హయాంలో రోడ్లపై చిన్నచిన్న గుంతలు పడితే, జగన్‌రెడ్డి, మంత్రి ధర్మాన మూడున్నరేళ్ల నుంచి గుడ్డిగుర్రం పళ్లుతోమారా? రాష్ట్రంలోని రహదారులపై కిలోమీటర్‌కు 24గుంతలున్నాయంటే వాటి పరిస్థితి ఎలా ఉందో చెప్పాల్సిన పనిలేదు. గడప గడపకు వెళ్లిన వైసీపీ ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి ఎక్కువగా రోడ్లకు సంబంధించిన సమస్యలే ఎదురవుతున్నాయి. జనానికి సమాధానం చెప్పలేక అధికార పార్టీ నేతలు ఎక్కడికక్కడ జారుకుంటున్నా జగన్‌రెడ్డి స్పందించకపోతే ఎలా?పల్లెల్లోనిరోడ్లపై నడుములోతు గుంతలు కనిపిస్తున్నా ప్రజాప్రతినిధులు ఏంచేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు.

## రోడ్ల సెస్సు పేరుతో రూ.2 వేల కోట్లు వసూలు

పెట్రోల్, డీజిల్‌పై రోడ్ల సెస్సు పేరుతో మూడున్నరేళ్లలో జగన్‌రెడ్డి రూ. 2వేల కోట్లు జనం ముక్కుపిండి వసూలు చేశాడు. రోడ్లు వేయడం చేతగాని ముఖ్యమంత్రి వాహనదారుల నుంచి రోడ్ సెస్ ఎందుకు వసూలుచేస్తున్నాడు? ప్రజల నుంచి వచ్చే ప్రతిపైసా ఓట్ల కొనుగోలుకోసమే జగన్ దాచేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ హయాంలో కేంద్రం ఆమోదంతో 5,486 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని పంచాయతీ రాజ్ శాఖ చేపట్టింది.

## పడకేసిన అనంతపురం-అమరావతి రోడ్డు

టీడీపీ హయాంలో చురుగ్గాసాగిన అమరావతి-అనంతపురం 6 లైన్ల ఎక్స్ ప్రెస్ వే పనుల్ని జగన్‌రెడ్డి పడుకోబెట్టాడు. విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కి విజయవాడ నుంచి భీమిలి భోగాపురానికి వేయాలనుకున్న రోడ్డునిర్మాణం కూడా జగన్‌హయాంలో నిలిచిపోయింది. జగన్‌రెడ్డి కక్షసాధింపులకు అంతిమంగా ప్రజలే బలవుతున్నారు.ప్రజలు మెచ్చేలా పరిపాలన చేయడం చేతగాని వ్యక్తిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడు. వైసీపీ పాలనలో రోడ్లనిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలి. ముఖ్యమంత్రికి చేతనైతే టీడీపీ ప్రభుత్వం వచ్చేలోగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై ఉన్న గుంతలైనా పూడ్చితన పనితీరు నిరూపించుకోవాలని రఫీ హితవు పలికారు.

# చందుపై రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 26 మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, మాజీమంత్రి పరిటాల సునీత, సిపిఐ రామకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు తోపుదర్తి చందు మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నేతలు రాప్తాడు ఎస్సై కి ఫిర్యాదుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జూటూరు రామకృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు చిదకొండ బీరన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు హెచ్ ముత్యాలప్ప, అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పరపల్లి రాముడు పాల్గొన్నారు.



# క్రైమ్ క్యాపిటల్‌గా నెల్లూరు!

### కోటంరెడ్డిపై దాడికి లోకేష్ ఖండన

అమరావతి (చైతన్యరథం), **నవంబర్ 26:** జగన్ రెడ్డి మూడు రాజధానులకి తోడు క్రైమ్ క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా నెల్లూరుని ప్రకటించినట్లుగా ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. నెల్లూరులో కోటంరెడ్డి శ్రీనివాసు లరెడ్డిపై దుండగులు కారుతో ఢీకొట్టి హత్యాయత్నం చేయడం దారుణమని అన్నారు. పెద్ద సైకో పాలనలో ఊరికో సైకో స్వైరవిహారం చేస్తున్నాడని దుయ్య బట్టారు. దాడికి పాల్పడిన వైసీపీ సానుభూతిపరుడు సైకో రాజశేఖరరెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



# ప్రతిపక్షనేతగా కోతలు.. ప్రభుత్వ అధినేతగా వాతలు

### టిడిపి యువనేత నారా లోకేష్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం), **నవంబర్ 26:** ప్రభుత్వం గిరిజనులకు దళితులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ ఎత్తివేయటంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ, నారా లోకేశ్ స్పందించారు. కొత్త ఎత్తుగడలతో ఉచిత విద్యుత్ ఎత్తివేయటం జగన్రెడ్డి బాదుడే బాదుడుకు నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రతిపక్షనేతగా కోతలు కోయటం, ప్రభుత్వ అధినేతగా వాతలు పెట్టడం జగన్ రెడ్డి మోసపు నైజమని అన్నారు.

నిరుపేద గిరిజనులు, దళితులు 200 యూనిట్ల లోపు ఇస్తున్న ఉచిత విద్యుత్ ఎత్తేసేందుకు.. ఆరు దశల పరిశీలన పేరుతో కొత్త ఎత్తుగడ వేశారని తెలిపారు. ఒక్క అల్లూరి జిల్లాలోనే 20 వేలకిపైగా గిరిజన కుటుంబాలకు వైసీపీ సర్కారు ఉచిత విద్యుత్ లేకుండా చేస్తోందని.. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది గిరిజనుల ఇళ్లల్లో చీకట్లు నింపుతోందని దుయ్యబట్టారు. ఉచిత విద్యుత్ ఎత్తేస్తూ దగా చేయటమే కాకుండా.. పాతబకాయిల పేరుతో వేధించడం దారుణమన్నారు. అమాయక, నిరుపేద గిరిజనుల్ని ఇలా దోచుకోవడం అన్యాయమని లోకేష్ విమర్శించారు.



# అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన జగన్ రెడ్డి

### మంగళగిరిలో రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి వినపత్రం

మంగళగిరి (చైతన్యరథం), **నవంబర్ 26:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలన సాగుతోందని తెలుగుదేశంనాయకులు తోట పార్థసారథి,గాదె పిచ్చిరెడ్డి, యర్ర గుంట్ల భాగ్యారావు ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలనను నిరసిస్తూ మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళగిరి పట్టణ, రూరల్ మండలం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాం గానికి కట్టుబడకుండా రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని అన్నారు.

రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే జగన్‌రెడ్డిని గద్దె దించడం ఒక్కటేమార్గం, రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తు న్న జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. మంగళగిరి నియోజకవర్గ టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు కళ్ళు తెరవాలని, మూరు?పు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని గద్దించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, గుంటూరు పార్లమెంట్ బిసి సగర సాధికార సమితి కన్వీనర్ పందేటి తిరుపతయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, మంగళగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, మండల కమిటీ సభ్యులు కొమ్మ సుకుమార్, గడదాసు రంగారావు,కర్నాటి శివసత్యన్నారాయణ,చింకా కోటేశ్వరరావు,పట్టణకమిటీ సభ్యులు ముసం రవికుమార్, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అన్నం నాగబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈపూరి పెద్దబ్బాయి,నియోజకవర్గ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి దాసరి సునీల్,నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి కల్వకొల్లు వీర రాఘవులు, టిఎన్టియుసి కార్యదర్శి చింతవెంకటేశ్వరరావు, మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమీరా, మండల మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నజీర్, వింజమూరి చంద్రశేఖర్, గుమ్మా హరిబాబు, రుద్రు కోటేశ్వరరావు, నక్క బాలకోటి,తోట గౌరిశంకర్, ఊట్ల కనకమల్లికార్జునరావు, తాత కోటయ్య, పందేటి శ్రీను,షేక్ హుస్సేన్ కొత్త పేట,పంది అప్పారావు, కొత్త శ్రీను, ఉద్దంటి గాంధీ,శానం మాణిక్యారావు,తోట శీనుబాబు,గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల నోరుగొట్టి

# సమ్మేళనాలు ఎందుకు?

- ఎవరి కోసం బీసీల ఆత్మీయ సమ్మేళనం?
- టిడిపి నేతలు కనకాచారి, గురుమూర్తి సూటిప్రశ్న

విజయవాడ(చైతన్యరథం), **నవంబర్ 26:** వైసిపి నిర్వహించబోయే బిసిల సమ్మేళనం ఎవరికోసం చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి, రాష్ట్ర ఉపాధి హామీ మండలి ఫిర్యాదుల విభాగం కమిటీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి సిఎం జగన్‌ను ప్రశ్నించారు. విజయవాడలోని టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు సంబంధించిన 35 సంక్షేమ కార్యక్రమాల్ని రద్దు చేసినందుకా, స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34శాతం ఉంటే 24శాతానికి తగ్గినందుకా సమ్మేళనం నిర్వహిస్తున్నదని నిలదీశారు. తెలుగుదేశంపార్టీ బడుగుల అభ్యున్నతి కోసం పెట్టిన 35 సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారని తెలిపారు.



ఆనాడు ఎన్టీరామారావు మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తే , చంద్రబాబు నాయుడు హయాంలో ఆ రిజర్వేషను 34శాతం పెంచారని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయ్యాక 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గడం వల్ల 10 శాతాన్ని బీసీలు నష్టపోయారని, దీనివలన 16,800 మంది బీసీలు పదవులకు దూరమయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ వద్ద భజన చేసే మంత్రులు, ఎమ్మెల్యేలు గత రెండున్నర సంవత్సరా లుగా బీసీ కార్పొరేషన్ నిధుల్ని నవరత్నాలకు మళ్లిస్తుంటే ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ఇటువంటి చేతగాని దద్దమ్మ మంత్రులు బీసీ ఆత్మీయ సమ్మేళనం పెట్టి బిసిలను ఏం ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం బిసిలకోసం ప్రవేశపెట్టిన ఆదరణ, ఉన్నత విద్యా శిక్షణ , విదేశీ విద్య, బిసీ స్టడీ సర్కిల్స్ , బీసీ భవన్లు, పెళ్లికానుక, నిరుద్యోగ భృతి వంటి 35 పథకాలను రద్దుచేసిన జగన్ బిసిలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నామినేటెడ్ పదవుల్లో ముఖ్యమైన వాటిని బీసీ వర్గాలకు కేటాయించారని చెప్పారు. బిసిలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ బీసీలను మోసం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి బీసీ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో పెద్దఎత్తున పోరాటం చేసి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి తీరుతామని కనకాచారి, గురుమూర్తి పేర్కొన్నారు.

# పిచ్చివాగుడు వాగితే ఇంటికొచ్చి కొడతాం!

## కనగానపల్లి మండల టిడిపి నేతల హెచ్చరిక



రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 26: తమపార్టీ అధినేతలు చంద్రబాబునాయుడు, లోకేష్, పరిటాల కుటుంబంపై పిచ్చివాడుగు వాగితే ఇంటికొచ్చి బడితపూజ చేస్తామని తెలుగుదేశం పార్టీ కనగానపల్లి మండల నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరుడు చందును తీవ్రంగా హెచ్చరించారు. శనివారం వారు కనగానపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ... పోయేరోజులు దగ్గరకొచ్చినంధువల్లే ఇలాంటి వాగుడు వాగుతున్నాడు, నీలాంటి వీధిరౌడీలకు భయపడేవారు తెలుగుదేశం పార్టీలో ఎవరూలేరని వారు పేర్కొన్నారు. అధినేతలపై చందు వ్యాఖ్యలను పాపంపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అనంతపురం రూరల్ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ జింక సూర్యనారాయణ, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి రఘు, రాప్తాడు తెలుగు రైతు అధ్యక్షుడు నారాయణస్వామి, హిందూపూర్ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, హిందూపూర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, కనగానపల్లి అరుణ, పాపంపేట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులు చందుపై చర్యలు తీసుకోరా?

టీడీపీ నేతలు ఏమీ చేయకున్నా కేసులు పెడుతున్న పోలీసులు ఒక పార్టీ అధినేత, మాజీ సీఎంపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఎందుకు చర్యలు తీసుకోరని ఆత్మకూరు మండల నాయకులు ప్రశ్నించారు. చందు నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చంచారు. ఆత్మకూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆత్మకూరు మండల్ కన్వీనర్ శ్రీనివాసులు రాష్ట్ర తెలుగు ఉత్త ప్రధాన కార్యదర్శి గడిపూడి నారాయణస్వామి రాష్ట్ర బీసీ సెల్ నారాయణ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజా రమేష్ తెలుగు అధ్యక్షుడు ఆత్మకూరు మండలం అంకె ఆనందు ఆత్మకూరు అక్కలన్న నాగార్జున పూల పత్తి కందులోల ఓబుల పత్తి రవి గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయా గురువు ఆది గ్యాస్ సీనా తదితరులు పాల్గొన్నారు

# ఫ్రస్టేషన్‌తో చందు అవాకులు, చెవాకులు



ధర్మవరం (చైతన్యరథం), నవంబర్ 26: రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ధర్మవరం తెదేపా నాయకులు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. తెదేపా అధినేత పైన, నారా లోకేశ్ పైన పరిటాల కుటుంబంపై రాప్తాడు యంయల్ఎ సోదరుడు చందు అసభ్య పదజాలంతో మాట్లాడిన సంధర్భంగా ధర్మవరం తెదేపా నాయకులు తీవ్ర స్థాయిలో స్పందించారు. మహిళలపై చందు మాట్లాడిన తీరు సభ్య సమాజం తల దించుకొనేలా ఉందని, చందు మాట్లాడిన మాటలు ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని మీరు మాట్లాడిన మాటలు మీ ఇంట్లో ఉన్న మహిళలు సమర్ధిస్తారేమో చూడాలని తెదేపా నాయకులు అన్నారు.

14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఈరాష్ట్రాన్ని పరిపాలించిన వ్యక్తిని వ్యక్తి గత దూషణలు చేయడం సహించారానిదని అన్నారు. మీలాంటి వాళ్ళు రాజకీయాల్లో ఉన్నందువల్లే రాజకీయ వ్యవస్థకు మొత్తం చెడ్డపేరు వస్తోందని తెదేపా నాయకులు తోపుదుర్తి సోదరులు నుద్దేశించి అన్నారు. మీకు చేతనైతే ఇతర రాష్ట్రానికి వెళ్లిన జాకీపరిశ్రమను తెప్పించాలని, లేకపోతే అలాంటి మరో పరిశ్రమను రాప్తాడులో నెల కొల్పాలని అవేమి చేతకాక వ్యక్తిగత దూషణలకు దిగితే నష్టపోయేది మీరే అన్నది తెలుసుకోవాలని అన్నారు. తెలుగుదేశంపార్టీ శ్రేణులు మీకంటే బాగా మాట్లాడగరని అయితే మాకు సంస్కారం అడ్డు వస్తోందని, క్రమ శిక్షణ గల తెదేపాలో ఉన్నాం కాబట్టి ఉరుకుంటు న్నామని తెలిపారు.

జాకీ పరిశ్రమ మీకుటుంబం వల్లే పోయిందని కేవలం పరిటాల కుటుంభం మాత్రమే ఆరోపించలేదని అన్ని పత్రికలు,కమ్యూనిస్టులు తోపాటు చివరకు మీ పార్టీ వాళ్ళుకూడా అదే మాట అంటున్నారన్న నగ్న సత్యాన్ని గ్రహించలేకపోవడం మీ అసమర్ధతకు తాత్కారణం అని అన్నారు రాప్తాడులో మీ బెదిరింపులవల్ల ఇంకా ఎంత మంది ఇబ్బంది పడుతున్నారో ఒకసారి అత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. మరొక్కమారు మాఅధినేతను కాని, లోకేష్ బాబు గారిని కాని, పరిటాల కుటుంభంపై అవాకులు చెవాకులు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో తేదేపా నాయకులు హెచ్చరించారు.



## నోటిదూల మాటలెందుకు

# తోపుదుర్తి చందూ?

- చేతనైతే పోయిన పరిశ్రమ తెప్పించు
- రామగిరి మండల టిడిపి నేతల హితవు

రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 26: తోపుదుర్తి చందూ ఆవేశంతో మాట్లాడడం కాదు... నీకు చేతనైతే పోయిన పరిశ్రమను తిరిగి తెప్పించు, నోటిదూలతో ఇలా దూషణలకు దిగితే అంతిమంగా నష్టపోయేది నియోజకవర్గ ప్రజలేనని తెలుగుదేశం పార్టీ రామగిరి మండల నాయకులు హితవుపలికారు. జాకీ పరిశ్రమ మీ కుటుంబం వల్లే పోయిందని కేవలం పరిటాల కుటుంబం మాత్రమే ఆరోపణలు చేయలేదు, అన్ని పత్రికలు, అలాగే కమ్యూనిస్టులు, చివరకు మీ పార్టీలో వారు కూడా చెబుతున్నారని అన్నారు. మరోసారి చంద్రబాబు నాయుడుని గాని, లోకేష్‌ను గాని, పరిటాల కుటుంబాన్ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డి.సుధాకర్, శ్రీసత్యసాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బి.రంగయ్య, టిఎన్ టియుసి జిల్లా ఉపాధ్యక్షులు నగేష్ నాయుడు, టిఎన్ టియుసి నియోజవర్గ కార్యదర్శి విశ్వనాథ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డి.పోతున్న, గుర్రం శ్రీనివాసులు, తిరుపాల్, క్రాంతి, ఓబులపతి, మల్లన్న, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ

### టి.టిడిపి ఆధ్వర్యాన త్వరలో

# రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర

- రాబోయే ఎన్నికల్లో యువత, మహిళలకు పెద్దపీట
- డిసెంబర్ 21న ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- బహిరంగసభకు అధినేత చంద్రబాబునాయుడు రాక
- తెలంగాణా టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 26: టి.టిడిపి త్వరలో తెలంగాణా వ్యాప్తంగా బస్సు యాత్ర జరపబోతున్నామని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సమీపంలోనే ప్రకటిస్తామని తెలంగాణఆ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జ్ఞానేశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ... బస్సుయాత్ర ఎన్నికల వరకు కొనసాగుతుందని చెప్పారు. టి.టిడిపి ఆధ్వర్యాన డిసెంబర్ 21వతేదీన ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హాజరవుతారని తెలిపారు. ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిది, అధినేత పాల్గొనే కార్యక్రమానికి గ్రామ, మండల స్థాయి నుంచి పెద్దఎత్తున జన సమీకరణ నిర్వహించి సత్తాచాటుతామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయాలని నిర్ణయించామని, టిడిపి జెండాను గ్రామగ్రామాన ఎగరవేస్తామని తెలిపారు.

**క్షేత్రస్థాయి పర్యటనలతో పార్టీ బలోపేతం**

క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతూ కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలని నిర్ణయించినట్లు జ్ఞానేశ్వర్ చెప్పారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిపై కరపత్రాలను ముద్రించి ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణాలోని ప్రధాన పార్టీలు ఒకరినొకరు తిట్టుకోవడం తప్ప రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి అనేది కనపడటం లేదన్నారు. బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరగాలన్న సంకల్పంతో మహనీయుడు ఎన్టీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని 40ఏళ్ల క్రితం స్థాపించారని అన్నారు. గ్రామ,వార్డుస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. నాయకులు లేనిచోట కార్యకర్తలనే నేతలుగా తయారుచేస్తామని చెప్పారు.

**యువత, మహిళలకు పెద్దపీట**

రాబోయే ఎన్నికల్లో యువత, మహిళలకు ప్రాధాన్యత నిస్తామని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. సమాజమే దేవాలయం %--% ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ఆశయసాధనకు చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ముందుకెళతామని చెప్పారు. ఎన్టీఆర్ యువతకు పెద్దపీట వేశారని, రాబోయేరోజుల్లో అదే అనుసరిస్తామని చెప్పారు. చంద్రబాబునాయుడు



హయాంలో తెలంగాణా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి గ్రామగ్రామాన కన్పిస్తున్నదని అన్నారు. తెలంగాణా ప్రజలు టిఆర్ ఎస్ ను నమ్మి రెండుసార్లు అవకాశమిస్తే అప్పులపాలు జేశారన్న భావన ప్రజల్లో నెలకొని ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన సాగుతోందని తెలిపారు. ధరణి వల్ల ప్రజలు ఏవిధంగా ఇబ్బందులు పడుతున్నారో కళ్లెదుట కన్పిస్తున్నదని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించాలంటే తిరిగి టిడిపిని ఆశీర్వదించాలని తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

# కుత్బుల్లాపూర్ నుంచి పార్టీలో చేరికలు

కాసాని జ్ఞానేశ్వర్ టి.టిడిపి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇతర పార్టీలనుంచి టిడిపిలోకి పెద్దఎత్తున చేరికలు ప్రారంభమయ్యాయి. తాజాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి నుంచి శివశంకర్ రెడ్డి, మద్దిరెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ ఎస్ కు చెందిన 50మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి జ్ఞానేశ్వర్ పసుపు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భావన్నారాయణ అమరనేని, పేరారెడ్డి దేవరపల్లి, రామకృష్ణ, దిలీప్, సురేష్ రాపూరి, సత్యనారాయణ, జనార్దన్ రెడ్డి, మధు, నాగేశ్వరరావు, రాజశేఖర్, ఉదయ్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన అడ్వకేట్ ముప్పిడి శ్యాం సుధాకర్ వైఎస్సార్ టిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నేతలు కాట్రగడ్డ ప్రసూన, వాసిరెడ్డి రామనాథం, రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శులు అజ్మీర రాజునాయక్, తళ్లూరి జీవన్, ఎంపిపి ఆరెం వరలక్ష్మి, సాంబశివరావు, నాగేశ్వరరావు, కాట్రం స్వామి, పారుపల్లి సురేష్, జానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం సభ ద్వారా టి.టిడిపిలో సరికొత్త ఊపు

## కార్యకర్తల్లో కసి ఉంది... ఓట్లరూపంలో మలచాలి! ◆ ఖమ్మం ముఖ్యనేతలతో జ్ఞానేశ్వర్ భేటీ



హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 26: పార్టీకి తిరిగి పూర్వవైభవం తేవాలన్న తెలంగాణా తెలుగుదేశం కార్యకర్తల్లో నెలకొని ఉంది, వారిలో ఉత్సాహాన్ని ఓట్ల రూపంలో మళ్లించగలిగితే మనకు తిరుగుండదని టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఖమ్మం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత పిన పాక నియోజకవర్గం గుండాల మండలానికి చెందిన టిడిపి ఎంపిటిసి ఎస్ కె సంధాని మృతికి సంతాపం తెలియజేస్తూ రెండునిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నాయకుల నుద్దేశించి జ్ఞానేశ్వర్ మాట్లా డుతూ... తాను బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో తొలి బహిరంగ సభ ఖమ్మంలో జరపాలని నిర్ణయించ మని, ఇందుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారన్నారు. ఏపిలో చంద్ర బాబునాయుడు ఎక్కడికివెళ్లినా ప్రజలు తండోపతండా లుగా వస్తున్నారని, తెలంగాణా రాష్ట్రంలో కూడా ఏపి సభలకు దీటుగా ఖమ్మం సభను విజయవంతం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.

### పార్టీకి గతవైభవం తెచ్చేలా ఖమ్మం బహిరంగసభ

**- పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి**



పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం సభను విజయవంతం చేయడానికి కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. ఇందులో భాగంగా త్వరలో ఖమ్మంలో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేసుకొని బహిరంగసభ విజయవంతంపై కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. టిడిపి తరపున నిలబడేవాడు గెలవాలి... గెలిచినవాడు ఈసారి పార్టీలోనే ఉండి ప్రజాక్షేత్రంలో పోరాడే వాడుగా ఉండాలని తెలిపారు. ఖమ్మం బహిరంగసభ ద్వారా తెలంగాణాలో పార్టీకి పూర్వవైభవం తెచ్చేవిధంగా విజయవంతం చేయాలని ముఖ్యనేతలకు పిలుపునిచ్చారు.

### పునర్నిర్మాణం కోసం పునరంకితమవుదాం

**- సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్ రావు**

తెలంగాణా రాష్ట్రంలో పార్టీని పునర్ నిర్మాణం కోసం అందరం పునరంకిత మవుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర పార్టీ సమన్వయ కర్త కంభంపాటి రామ్మోహన్ రావు విజ్ఞప్తిచేశారు. రాబోయే విజయాలకు ఖమ్మం సభ నాంది కావాలని అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఖమ్మం జిల్లాలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తల సూచనలను అధినేత దృష్టికి తీసుకెళతామని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉంటేనే నాయకులను విశ్వసిస్తారని, కష్టాల్లో ఉన్న ప్రజలకు మనమంతా అండగా నిలవాలని కోరారు.

### బక్కిన నర్సింహులు ఆధ్వర్యాన

# మహబూబ్ నగర్ పార్లమెంటు టిడిపి సమావేశం

పార్లమెంటు అధ్యక్షుడి నియామకంపై చర్చ



మహబూబ్ నగర్ (చైతన్యరథం), నవంబర్ 26: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కిన నర్సింహులు అధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం షాద్‌నగర్‌లో జరిగింది. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అధ్యక్షుడి ఎంపికపై చర్చించారు. అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు తీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి నాయకులు కొడంగల్ నుండి బాలకిషోర్ యాదవ్, నియోజకవర్గం సమన్వయకర్త బి కే రాములు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అచ్యుతారెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి వెంకటయ్య, పార్లమెంట్ నాయకులు శాంత కుమార్, మాణిక్యం రవి, అమృత రెడ్డి పాల్గొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం నుండి సి వెంకటేశ్వర రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గంధం ఆనంద్, టౌన్ ప్రెసిడెంట్ కర్రకోట రమేష్, ఫరక్ నగర్ మండల ప్రెసిడెంట్ కుమారస్వామి, కేశంపేట మండల ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కొత్తూరు బాల్ రెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు కే అంజయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి అంజయ్య గౌడ్, నరసింహులు, బాలయ్య, భాస్కర్ రెడ్డి, నరసింహులు యాదవ్, కావలి నరసింహులు, బాబు నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా మహబూబ్ నగర్ నియోజకవర్గం నుండి ఎండి కాసిం, బాలప్ప, చెన్నయ్య, మురళి, మండల కోఆర్డినేటర్ తిరుపతయ్య, ముదిరాజ్ కేశవులు శ్రీనివాసులు, ఆంజనేయులు పాల్గొన్నారు. నారాయణపేట నియోజకవర్గం నుండి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, జడ్చర్ల నియోజకవర్గం నుండి జై భీమయ్య, మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.



# జ్ఞానేశ్వర్‌ను కలిసిన టిఎన్‌టియుసి నాయకులు

**సింగరేణి ఎన్నికల్లో పోటీపై చర్చ**

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 26: తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ను శనివారం టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకె బోస్, ఉపాధ్యక్షుడు బిఆర్ మోహన్ రావు, కార్యదర్శి శ్యామ్ కుమార్ ఎన్టీఆర్ భవన్ లో కలిశారు. సింగరేణి కాలరీస్ ఎన్నికల్లో టిఎన్ టియుసి పోటీచేసే అంశంపై ఈ సందర్భంగా చర్చించారు. ఎవరితోనూ పొత్తులేకుండా ఒంటరిగా పోటీచేస్తామని వారు పేర్కొన్నారు.

జాతీయం
NATIONAL NEWS





## మేఘాలయలో కొనసాగుతున్న హింసాకాండ

### అమిత్ షా, సీఎం సంగ్మా దిష్టిబొమ్మల దహనం

షిల్లాంగ్, నవంబరు 26: మేఘాలయలో మంగళవారం సాయంత్రం నుంచి హింసాకాండ కొనసాగుతోంది. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో శనివారం మేఘాలయ సిఎం కాన్‌రాడ్ కె సంగ్మా నివాసం ముందు నిరసనకారులు గుమిగూడి ఆందోళనకు దిగారు. కేంద్ర మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రాష్ట్ర హెూం మంత్రి లక్ మెన్ రింబోయ్‌తో దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఆ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అస్సాం పోలీసులు, ఫారెస్ట్ గార్డులకు, సరిహద్దు గ్రామస్తులకు మధ్య మంగళవారం జరిగిన ఘర్షణలో ఆరుగురు మృతి చెందారు. వెస్ట్ కర్బీ అంగ్లాంగ్ జిల్లా, మేఘాలయలోని పశ్చిమజైంతియా హిల్స్‌లోని ముక్రోహ్ గ్రామం సరిహద్దుప్రాంతంలో ఈ ఘర్షణ జరిగింది.దాంతో ఆ రోజు నుంచి మేఘాలయలో అల్లర్లు,విధ్వంసకాండ మొదలయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం ఐదు సామాజిక సంస్థలకు చెందిన నిరసనకారులు ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారు. కొన్ని గ్రూపులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలుపగా, మరి కొన్ని గ్రూపులు వాహనాలను తగులబెట్టి నిరసన తెలిపాయి.

కాగా, శనివారం సీఎం సంగ్మా బంగ్లా ముందు ప్రదర్శన నిర్వహించేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో నిరసనకారులు వారితో గొడవ పడ్డారు. మేఘాయ ప్రభుత్వం ఏడు జిల్లాల్లో శుక్రవారం నుంచి 48 గంటల పాటు ఇంటర్నెట్ ను నిలిపివేసింది. వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని వాటిని నిషేధించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## పీఎస్ఎల్వీ సీ 54 ప్రయోగం విజయవంతం

### అంతరిక్షంలోకి 9 ఉప గ్రహాల ప్రవేశం

సూళ్లూరుపేట, నవంబరు 26: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ సీ 54 రాకెట్ ప్రయోగం శనివారం విజయవంతమైంది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం(ఎస్డీఎస్సీ) నుంచి ప్రయోగించిన ఈ రాకెట్ ద్వారా భూమి పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్-06)తోపాటు మొత్తం 9 ఉప గ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. బెంగళూరుకు చెందిన పిక్సెల్ అభివృద్ధి చేసిన భూ పరిశీలన ఉపగ్రహం 'ఆనంద్' భారతదేశంలో ప్రైవేట్‌గా నిర్మించిన మొట్టమొదటి ఉపగ్రహం. ఈ ఉపగ్రమాలను బహుళ కక్ష్యల్లోకి విజయవంతంగా పంపారు. 960 కేజీల ఓషన్ శాట్-6తో పాటు మరో 8 నానో శాటిలైట్లు ఇందులో ఉన్నాయి. భూటాన్‌కు చెందిన ఓ శాటిలైట్ 'భూటాన్ శాట్' కూడా ఇందులో ఉంది.

ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు చైర్మన్ అర్ముగం రాజరాజన్ శుక్రవారం ఉదయం 10:26 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రమే రాకెట్ లోని నాల్గో దశలో ద్రవ ఇంధనం నింపే ప్రక్రియ పూర్తి చేశారు. ఆ తర్వాత అన్ని పరీక్షలు నిర్వహించి రాత్రి 10 గంటలకు రాకెట్ రెండో దశకు అవసరమైన లిక్విడ్ ప్యూయెల్ నింపారు. దాదాపు 25 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం ఉదయం 11 :56 గంటలకు ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్?ను నింగిలోకి పంపారు.

## సీనియర్ సిటిజన్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై పెరిగిన వడ్డీ రేట్లు



న్యూఢిల్లీ, నవంబరు 26: సీనియర్ సిటిజెన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంకులు గత కొద్ది రోజులుగా వడ్డీ రేట్లు పెంచుతున్నాయి. ఈ వారంలో డీబీఎస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎఫ్‌డీ రేట్లను పెంచాయి. యూనియన్ బ్యాంకు పెంచిన ఎఫ్‌డీ రేట్లు ఈనెల 25 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు ఈ బ్యాంకు రెగ్యులర్ డిపాజిటర్లకు 800 రోజులు, మూడు సంవత్సరాల డిపాజిట్లకు 7.3శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు మరో 0.5 శాతం అధికంగా 7.8 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. డీబీఎస్ బ్యాంకు సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై వడ్డీ రేటును 7.75 శాతానికి పెంచింది. ఈ బ్యాంకు వడ్డీ రేట్లు ఈనెల 18నుంచే అమల్లోకి వచ్చాయి. సీనియ ర్ సిటిజన్ల డిపాజిట్లకు ఉజ్జీవన్‌స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8.75శాతం, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 9 శాతం వడ్డీని ఇవ్వనున్నట్లు ప్రకటించాయి. 725 రోజుల కాలపరిమితి కలిగిన సీనియర్ సిటిజన్ల డిపాజిట్లకు ఆర్‌బీఎల్ బ్యాంకు 7.75శాతం వడ్డీని ప్రకటించింది. 777 రోజుల కాలపరిమితి కలిగిన సీనియర్ సిటిజన్ల డిపాజిట్లకు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల 1వ తేదీ నుంచి 7.75శాతం వడ్డీ ఇస్తోంది. 750 రోజుల సీని యర్ సిటిజన్ల డిపాజిట్లకు ఫెడరల్ బ్యాంక్ అక్టోబరు 10 నుంచి 7శాతం వడ్డీ ఇస్తోంది. 36 నెలల నుంచి 10 ఏళ్ల కాలపరిమితి కలిగిన సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై ఎస్ బ్యాంక్ ఈనెల 3 నుంచి 7.5 శాతం వడ్డీ ఆఫర్‌చేస్తోంది. 1.5 సంవత్సరాల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7.25వడ్డీ ఇస్తోంది. 750 రోజుల డిపాజిట్లపై ఐడీఎఫ్‌సీ బ్యాంక్ అక్టోబరు 10 నుంచి 7.75 వడ్డీ రేటు, 501 నుంచి 749 రోజుల డిపాజిట్లపై 7.25 శాతం వడ్డీ ఇస్తోంది.






## పాకిస్థాన్ లోని అన్ని శాసనసభల నుంచి వైదొలగాలని ఇమ్రాన్ నిర్ణయం

ఇస్లామాబాద్: దేశంలోని అన్ని అన్ని శాసనసభల నుంచి తమ పార్టీ వైదొలుగుతుందని పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన ప్రకటన చేశారు. అన్ని శాసనసభల నుంచి వైదొలిగే విషయాన్ని ముఖ్యమంత్రులతో చర్చించానని, పార్లమెంటరీ పార్టీ సమావేశం తర్వాత తుది నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. పాక్ మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుత పాలకులను ముందస్తు ఎన్నికలను ప్రకటించాలని ఒత్తిడి చేయడానికి ఈ సరికొత్త నిర్ణయాన్ని ప్రకటించారు. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ దేశంలోని అన్ని శాసనసభల నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పాకిస్తాన్ ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది.



# రష్యా షెల్లింగ్‌లో 32 మంది మృతి!

## శాంతి అంటూనే దాడులు చేస్తోందన్న ఉక్రెయిన్

ఉక్రెయిన్: దాదాపు తొమ్మిది నెలల అనంతరం ఖేర్సన్ నగరం నుండి రష్యా బలగాలను ఉపసంహరణను నవంబర్ 11నాటికి పూర్తి చేశాయి. రెండు వారాల క్రితం మాస్కో అనుకూల దళాలు వైదొలిగినప్పటి నుండి దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతంలోని ఖేర్సన్‌లో కనీసం 32 మంది రష్యా షెల్లింగ్‌లో మరణించారని ఉక్రెయిన్ పోలీసు అధిపతి శనివారం తెలిపారు.

ఇప్పుడు వారు డ్నిప్రో నది తూర్పు ఒడ్డున ఉన్నారు, అక్కడి నుండి వారు నగరంపై ఒక పథకం ప్రకారం తరచూ షెల్లింగ్ చేస్తూనే ఉన్నారని తెలిపారు.

రోజువారీ రష్యన్ షెల్లింగ్ నగరాన్ని నాశనం చేస్తోంది, శాంతిపేరుతో రష్యా స్థానిక నివాసితులను చంపుతోంది. మొత్తంగా ఖేర్సన్ ప్రాంతంలో రష్యా 32 మంది పౌరులను గత రెండువారాల్లో చంపిందని ఉక్రెయిన్ నేషనల్ పోలీస్ చీఫ్ ఇహోర్ క్లైమెంకో ఫేస్‌బుక్‌లో తెలిపారు. దేశంలోని ప్రశాంతమైన ప్రాంతాల్లో ఆశ్రయం పొందేందుకు చాలామంది ప్రజలు తమ స్వస్థలాలను ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. చాలామంది నివాసితులు వారి ఇళ్లలోనే ఉన్నారు, మేము వారికి సాధ్యమైనంత గరిష్టస్థాయి భద్రతను అందించాల్సి ఉందని తెలిపాడు. ఇదిలావుండగా నగరంలో విద్యుత్తు పునరుద్ధరించినట్లు అధ్యక్షుడి సీనియర్ సహాయకుడు శనివారం తెలిపారు. ఈ ప్రాంతంలో రష్యా దళాలు,వారి సహచరులు చేసిన యుద్ధ నేరాలుగా తాము మొత్తం 578 కేసులను నమోదు చేసినట్లు క్లైమెన్కో చెప్పారు. అంతర్జాతీయ యుద్ధచట్టాల దుర్వినియోగం చేశారన్న ఆరోపణలను మాస్కో కొట్టివేసింది.

# రష్యా, ఉక్రెయిన్‌లలో మరో 50మంది యుద్ధఖైదీలకు విముక్తి

మాస్కో: రష్యా, ఉక్రెయిన్‌లు గురువారం యుద్ధ ఖైదీల వరుస మార్పిడిలో భాగంగా ఇరుపక్షాలు మరో 50 మందిని అప్పగించినట్లు కైవ్, మాస్కోలోని అధికారులు తెలిపారు. పట్టుబడిన 50 మంది రష్యన్ సైనికులను ఉక్రెయిన్ విడుదల చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రెయిన్, రష్యా ఇప్పటివరకు 1,000 మంది యుద్ధ ఖైదీలను మార్చుకున్నాయి.

ఉక్రెయిన్ ప్రెసిడెన్షియల్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఆండ్రీ యెర్మాక్ టెలిగ్రామ్‌లో మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు 48 మంది సైనికులు, ఇద్దరు అధికారులు వచ్చారు. వారిలో మెరైన్‌లు, పదాతిదళ సిబ్బంది, సరిహద్దు గార్డులు మరియు ప్రాదేశిక రక్షణ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. మేము మారియపోల్ యొక్క 19 మంది రక్షకులను తిరిగి తీసుకురాగలిగాము ... అలాగే 15 మంది ఖైదీలను (యుద్ధం) చోర్నోబిల్ అణు విద్యుత్ ప్లాంట్ నుండి, ఏడుగురు జ్మిని ద్వీపం నుండి తీసుకువచ్చినట్లు యెర్మాక్ చెప్పారు. రష్యా నియంత్రణలో ఉన్న ఉక్రెయిన్ డొనెట్స్క్ ప్రాంతంలో మాస్కో-మద్దతుగల అధిపతి డెనిస్ పుషిలిన్ మాట్లాడుతూ కైవ్‌తో ఖైదీల మార్పిడి జరుగుతోందని, ఇందులో ఇరువైపులా 50 మంది యుద్ధ ఖైదీలకు విముక్తి లభించినట్లు చెప్పారు.



### జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలన చూసి...

# ఇదేమి ఖర్మ అంటున్నారు

### జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి



జమ్మలమడుగు, నవంబర్ 26 (చైతన్యరథం) : రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మల మడుగు తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలన చూసి... ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు అన్నారు. హైకోర్టు న్యాయవాదులను దూషిస్తే.. వారే పిటిషన్ వేసుకోవాల్సి వచ్చింది అని చెప్పారు. ఇలాంటి స్థితి ఎన్నడూ రాష్ట్రంలో లేదు అన్నారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం లేకపోతే పార్లమెంటుకు వెళ్లి ఏపీ హైకోర్టును మూసివేయమని అడగండి అని న్యాయవాదులు వాపోయారంటే రాష్ట్రంలో ఎంతటి రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగుతుందో అర్థం చేసుకోవాలి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఆరోపణలు చేస్తూ సాక్షాత్తు ముఖ్యమంత్రి లేఖ రాయడం దేశ చరిత్రలో మొట్టమొదటి సారి మన రాష్ట్రంలో జరిగిందన్నారు. దళిత మెజిస్ట్రేట్ రామ కృష్ణ, అతని తమ్ముడిపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఠా దాడి చేసి చంపాలని చూశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలకు పైగా కోర్టుధిక్కరణ కేసులు ఎదుర్కొంటుందంటే రాష్ట్రంలో ఎంతగా రాజ్యాంగ వ్యతిరేక పాలన నడుస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలి అని తెలియచేశారు. నేడు రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసారు అన్నారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రమేష్‌కుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దాడిని చరిత్ర ఎన్నటికీ మరిచిపోదు అని గుర్తు చేసారు. ఈ కేసు విచారించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాకేష్ కుమార్ మిశ్రా రాష్ట్ర ప్రభుత్వం తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, తులసిరెడ్డి,రాయలకిరణ్, G.L. కళాయిగారి ఖదీర్, నరసింహారెడ్డి, వెంకట్ సుబ్బారెడ్డి, సుదీర్‌రెడ్డి, లక్ష్మి నారాయణరావు, నెల్సన్, ఫిలిప్, ఐజయ్య, మరియు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### డిసెంబర్ ఒకటో తేదీన ఇదేం ఖర్మ ప్రోగ్రాంను

## విజయవంతం చేయాలి

### టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చంచల బాబు యాదవ్

ఉదయగిరి, నవంబర్ 26 (చైతన్యరథం) : జగన్ పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు రాష్ట్రానికి ఇదేం ఖర్మరా బాబు అని అంటున్నారని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఉదయగిరి లోని తన అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీన జరగబోయే ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మైనార్టీ సెల్ స్టేట్ ఉపాధ్యక్షులు ఎస్ కే రియాజ్, సీతారాంపురం మాజీ జడ్పిటిసి సభ్యులు కలివల జ్యోతి, సీనియర్ టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సి మండల నాయకులు రాజా, టిడిపి మాజీ మండల అధ్యక్షులు వెంకట స్వామి, బొజ్జ నరసింహులు, మాజీ మండల ఉపాధ్యక్షులు చల్ల కొలుచు రమణ యాదవ్, మా భాష వెంకటేష్‌చౌదరి, మహిళా నాయకురాలు అరుణమ్మ టిడిపి కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అభాసుపాలౌతోంది

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు, నవంబర్ 26, (చైతన్యరథం) రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అభాసుపాలౌతోందని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలనపై పాడేరు నియోజకవర్గంలో అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలనపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహాసంపాలైంది. జగన్ రెడ్డి పరిపాలనతో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అన్న పదానికి అర్థమే మారిపోయింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసి, అనైతికమైన, అప్రజాస్వామిక విధానాల ద్వారా



ప్రజల గొంతుకను అణచి వేస్తున్నారు. జగన్ పాలనలో హింస రాజ్యవిధానంగా మారిందని గిడ్డి ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్, నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు రాధాకృష్ణన్ నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రోబ్బి రాము, అరకు పార్లమెంట్ మహిళా కార్యదర్శి డిప్పల వెంకట కుమారి, జీకే వీధి మండల అధ్యక్షులు ముక్కల రమేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దప్పోడి వెంకటరమణ, కె రమేష్ నాయుడు గుండెరి పారిజాతం( గిరి), దప్పోడి శంకర్, కిముదు సింహాచలం, శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు



విజయవాడ, నవంబర్ 26, (చైతన్యరథం): రాష్ట్రంలో మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా హింసను ప్రేరేపించే రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బెజ్జం జైపాల్ ఆధ్వర్యంలో 63వ డివిజన్ రాజీవ్ నగర్ 100 రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమ మహేశ్వరరావు పాల్గొని భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం డివిజన్ ఇంచార్జ్ బత్తుల కొండ ఆధ్వర్యంలో నవనీతం సాంబశివరావు, లబ్బా వైకుంఠం, లబ్బ దుర్గా కోలా శ్రీను డివిజన్ నాయకులు చేతుల మీదుగా పేదలకు మహిళలకు వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా బోండా ఉమ మహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారతదేశంలో ఉందని ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కూడా భారతదేశం ఉందని దానికి భారతీయులుగా మనందరం గర్వించాల్సిన విషయం అని ఆయన అన్నారు. ఆనాడు మహానుభావుడు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఈ దేశం కోసం దేశంలో నివసిస్తున్న అట్టడుగు వర్గాల నుండి అత్యున్నత వర్గాల వరకు అందరికీ సమానంగా తన మేధాశక్తిని ఉపయోగించి రాసిన రాజ్యాంగం పార్లమెంట్లో ఆమోదించబడి నేటికీ 73 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు భారతీయులందరకు పెద్ద పండుగ దినమని అన్నారు. యావత్ భారతావని స్వేచ్ఛ వాయువులు పీల్చడం మొదలైన రోజు అని కూడా ఆయన గుర్తుచేశారు. 1949 నవంబర్ 26రోజున పార్లమెంట్లో రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగిందన్నారు. నాడు ఎన్నో ఏళ్ళు కష్టపడి ఫ్రీడమ్ ఫైటర్స్ నిర్మించిన వ్యవస్థలను నేడు పొలిటికల్ బ్చర్ జగన్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాలరాశి అనైతికమైన అప్రజ స్వామిక విధానాల ద్వారా ప్రజల గొంతుకను అంచివేయాలని వైకాపా ప్రభుత్వం కుట్ర పన్నింది.

జగన్ పాలనలో హింసా రాజ్య విధానంగా మారింది. ఏపీ పోలీసులు ఎమర్జెన్సీను తలపిస్తు న్నారు. బీహార్ కన్నా ఏపీలోనే అక్రమ నిర్బంధాలు ఎక్కువయ్యాయి. పోలీసులు చట్ట నిబంధనను అనుసరిం చడం లేదని బొండా ఉమామహేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి ఉదయశ్రీ, దెందుకూరి మురళీకృష్ణంరాజు, గంట కృష్ణమోహన్, గొట్టుముక్కల వెంకీ, తొట్టెంపూడి ఉదయ్ శంకర్, కొడాలి వంశీ, గరిమెళ్ళ బెజ్జం సురేష్, లాయర్ రాజేష్వరరావు అన్వర్, Sk. బాజి,జానీ భాష, మెహర్, పాపాలు, తురంగి నాగమణి, నల్లమోతు రజిని, గరిమెళ్ళ రాధిక, గౌసియా, దాసరి దుర్గారావు, గౌస్ బాషా, దుర్గాసి చిన్న రాము, శ్రీకాంత్, యం.మల్లేశ్వరరావు ఎస్కె సుబాని, ఎస్కె నాగూర్ బి, ఎస్కె.హుస్సేన్ బి, పిరియా సోమేశ్వరావు, పత్రి రాఘవ, బెజవాడ తిరుపతి, అమర్నాథ్, దుర్గారావు (బంక్) ,ఇచ్చి అచ్యుత్, బిరుదు పార్థు, ఎర్ర నాగుల శ్రీనివాసరావు, దుర్గారావు(పైడి),సీల దుర్గారావు, ఎస్ఆర్ఆర్ శ్రీను, శివయ్య, చరణ్ సాయి, రాం జె డోలా ఆనంద్ (బుడ్డి) పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

---

### లోకేష్ పాదయాత్ర

## చరిత్రలో నిలచిపోతుంది

### టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోషిత్



అమరావతి(చైతన్యరథం), నవంబర్ 26: జగన్‌రెడ్డి సాగిస్తున్న అరాచక పాలనను నిరసిస్తూ టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్ర. చరిత్రలో నభూతో నభష్యత్ అన్నవిధంగా నిలచి పోతుందని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోషిత్ పేర్కొన్నారు. లోకేష్ చేయబోతున్న పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కానుంది. తడ నుంచి ఇచ్చా పురం వరకు ప్రతిఒక్కరి కష్టాలను తెలుసుకునేలా పాదయాత్ర సాగుతుంది. 2014కి ముందు 'మీకోసం' యాత్ర ప్రజల్లోకి ఎంతగా చొచ్చుకొని వెళ్లిందో యావత్ తెలుగు ప్రజా నీకానికి తెలిసిందే. అంతకంటే మిన్నగా లోకేశ్ యాత్ర విజయవంత మవుతుంధని తెలిపారు. రాష్ట్రవినాశనమే లక్ష్యంగా అధి కార వైసీపీ సాగిస్తున్న అరాచక పాలనను దునుమాడే రామ బాణం లా లోకేశ్ యాత్ర సాగనుంది. రాష్ట్రప్రజలున్నారు.వారి ఆశలు, ఆశయాలు,ఆకాంక్షలు, ఆలోచనలే వారధిగా లోకేశ్ బాబు వేసే ప్రతిఅడుగు అధికారపార్టీకి నిద్రలేనిరాత్రులు మిగు లుస్తుంది ఏపీయువశక్తి ఉత్తుంగ తరంగమై పాదయాత్రలో పాలుపంచుకొని సంఘీభావం తెలపాలని లోహిత్ పిలుపు నిచ్చారు.

---

### రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి

## వ్యవస్థలను నాశనం చేస్తున్న జగన్ ప్రభుత్వం

### శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



రామచంద్రాపురం, నవంబర్ 26 (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం రాజ్యాంగాన్నితుంగలో తొక్కి వ్యవస్థలను నాశనం చేస్తున్నదని శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్‌రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మహనీయులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పాడు చేసి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్‌రెడ్డి సుబ్రహ్మణ్యం విమర్శించారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతపాలన రాజ్య మేలుతుందని అక్రమ అరెస్టులు, దాడులు హింసాత్మక సంఘటనలు పెరిగి పోయాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సుబ్రహ్మణ్యం అన్నారు. ఎన్నోఏళ్ళు పోరాటం చేసి స్వతంత్ర ఉద్యమకారులు మనకు సాధించిన స్వాతంత్ర్యాన్ని దుర్వి నియోగం చేస్తూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి వ్యవస్థలను నాశనం చేస్తున్నారని సుబ్రహ్మణ్యం ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో కడియాల రాఘవన్, పెంకే సాంబశివరావు, పోతుల మాధవ, పెందుర్తి భానుమూర్తి, ఉప్పాడ అప్పారావు, చలగల పెద్దాపురం, కారం సత్తిబాబు, భీమారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, పంపన శ్రీనివాసరావు, గుబ్బల ముసలయ్య, వెలుగుబంట్ల లక్ష్మణ్, కొసనా శ్రీనివాసరావు, ఈదల దొరబాబు, సూదంశెట్టి గంగాధర్, రెడ్డి నాగేంద్ర, కడలి మహేశ్, పంపన ఏడుకొండలు, ఆదిమూలం బ్రహ్మాజీ గుబ్బలమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు, నవంబర్ 26, (చైతన్యరథం): దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం విజయరాయిలో జరగబోయే చంద్రబాబు పర్యటన ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం పెదవేగి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. ఆయన గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్య కర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. జగన్ పత్రికల స్వాతంత్ర్యాన్ని హరించి వేస్తున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థం మారిపోయింది. ఎమర్జెన్సీని తలపిస్తు న్న పోలీసులు బీహార్ కన్నా ఏపీలోనే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఎక్కువైపోయాయి. పోలీసులు చట్టనిబంధనలను అనుసరించడం లేదు. ఇది చాలా విచారకరం. ఎం.పీ రఘురామకృష్ణారెడ్డిని అక్రమం గా అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటే ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. సామాన్య ప్రజలకు రక్షణ లేదు. రాజ్యాంగం ఎప్పుడు గొప్పదే అది మంచి వారి చేతిలో ఉంటే మంచిగా పరిపాలన సాగుతుంది. అదే చెడ్డవారి చేతిలో ఉంటే చెడు పరిపాలన సాగిస్తారు. రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా జరగాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు.

# బెస్త కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠ ప్రభాకర్‌చౌదరి



అనంతపురం, నవంబర్ 26, (చైతన్యరథం) : బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా లో జరుగుతున్న నిరాహార దీక్షలో శనివారం అనంత పురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠ ప్రభాకర్ చౌదరి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లుడుతూ వైసీపీ ప్రభుత్వం 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిందే తప్ప వాటికి నిధులు మంజూరు చేయలేదన్నారు. అనేక కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవన్నారు. కొన్ని కార్పొరేషన్ నిధులు ప్రభుత్వం దారి మళ్లించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# కామాక్షి కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ విశ్వ బ్రాహ్మణ కమిటీ



అనపర్తి, నవంబర్ 26, (చైతన్యరథం): అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఆర్‌ఎస్ పేటలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యం లో శనివారం కోటిపల్లి కామాక్షి కుటుంబాన్ని పరా మర్శించారు. అనంతరం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడు తూ ఇటీవల బిక్కవోలు మండలం ఆర్‌ఎస్‌పేటలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఈ ప్రభుత్వం పోలీసులతో రాజ్యమేలుతోందన్నారు. రాష్ట్రాన్ని దోపిడీ రాజ్యంగా తయారు చేసిందన్నారు. అనధికార అరాచకం జరుగుతోందని తెలిపారు. ఈ రాష్ట్రంలో దానికి ప్రబల ఉదాహరణ కోటిపల్లి కామా క్షి, మురళీకృష్ణల ఆత్మహత్య యత్నమే అందుకు నిద ర్శనమన్నారు. పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ విశ్వ బ్రాహ్మణ కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ స్టేట్ సెక్రటరీ సింహాద్రి కనకచార్యులు, విశ్వ బ్రాహ్మణ కమిటీ బృందం పాల్గొంది.



## అమలాపురంలో తెలుగుమహిళల

# మాటామంతీ

అమలాపురం (చైతన్యరథం), నవంబర్ 26: డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణం 17వ వార్డులో తెలుగు మహిళ ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రభు త్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు. ఉచిత రేషన్ కొందరికే ఇస్తున్నారని,వార్డులో అంగన్‌వాడీ స్కూల్‌కి సరియైన భవనం లేదని, చీమలు, పాము లు వస్తున్నాయని తెలిపారు. డ్వాక్రా గ్రూపుల అభ యహస్తం డబ్బులు ప్రభుత్వం కాజేసిందని, విద్యా దీవెన సకాలంలో అందక కాలేజీల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసా రు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఉద్యోగాలివ్వకపోవడంతో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అధికారి జయవెంకట లక్ష్మి, రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకి రెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ, అసెంబ్లీ మహిళా అధ్య క్షురాలు గెల్లా మీనాకుమారి,అమలాపురం రూరల్ మహిళా అధ్యక్షురాలు యనమదల లక్ష్మి, గెద్దాడ సత్యవాణి, బోడా సీత, అప్పారి సుశీల వార్డు మహిళలు పాల్గొన్నారు.

# జగన్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారు

## గిద్దలూరు టిడిపి నాయకులు



గిద్దలూరు, నవంబర్ 26,(చైతన్యరథం): ప్రకాశం జిల్లా గిద్దలూరు స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అదేశలమేరకు టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ముందుగా రాష్ట్రప్రజలకు రాజ్యాంగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాష్ట్రంలో డా.బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని నాయకులు వ్యాఖ్యానించారు. సీఎం జగన్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి అవినీతి చేయడమే తన పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై భౌతికంగా దాడులు చేయడం, దొంగ కేసులు పెట్టడం వంటి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుకాకుండా రాజారెడ్డి రాసిన రాజ్యాంగం అమలులోవుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో దేశంలోనే ముందున్న మన ఆంధ్రరాష్ట్రం ఇప్పుడు ఎందుకు ఇలా అయిపోయింది. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి? ప్రజలంతా ఆలోచన చేయాలి అన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్ పద్ధతి మార్చుకోకపోతే రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని టిడిపి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు షానీషా వలి, తెలుగుయువత పార్లమెంట్ ప్రధానకార్యదర్శి బోయిల పల్లి కిషోర్, టీడీపీ సీనియర్ నాయకులు గోంటికా చిన్న కొండయ్య యాదవ్, గోనుగుంట్ల బాల నరసయ్య, నియోజకవర్గం మైనారటి అధ్యక్షులు షేక్. అహమ్మద్ బాషా, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, షేక్.బద్రి బాషా, పార్లమెంట్ తెలుగు,యువత సభ్యులు సుండీ రమణ, యూనిట్ ఇంచార్జ్ మండ్ల రంగ నాయకులు, కాపు నాయకులు వెంకటప్ప, రాష్ట్ర వాణిజ్య కార్యనిర్వహణ కార్యదర్శి గర్రె సాయినాథ్, చిలకల రమణ, నబీ, క్లస్టర్ ఇంచార్జ్ మూల వెంకట రామిరెడ్డి, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి దూదేకుల దస్తగిరి, సయ్యద్ సద్దాం ఉస్సేన్, సయ్యద్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

### రాజారెడ్డి రాజ్యాంగం పోవాలి..

# అంబేద్కర్ రాజ్యాంగం రావాలి

- అంబేద్కర్ ఆశయాలు చంద్రబాబుతోనే సాధ్యం
- గోపాలపురం ఇంఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం, నవంబర్ 26, (చైతన్యరథం): రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి మూడున్నరేళ్లుగా జగన్మోహన్‌రెడ్డి తూట్లు పొడుస్తూ.. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని, ప్రజలకు, స్వతంత్రత, భావ ప్రకటన స్వేచ్ఛాహక్కు కరువయ్యాయని గోపాలపురం ఇంఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు ఆరోపించారు.

ప్రజల హక్కులను కాలరాస్తూ అన్ని వర్గాలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెళ్ళ చింతలగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల వేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ... నియంతపాలనకు చరమగీతం పాడే రోజులు త్వరలోనే రాబోతున్నాయని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న విధంగా రాజ్యాంగాన్ని అమలు చేసే శక్తిసామర్థ్యాలు ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉన్నాయన్నారు. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టిన దిక్కుమాలిన ప్రభుత్వం వైసీపీ అని మండిపడ్డారు. ప్రశ్నించే హక్కును ప్రజలకు అంబేద్కర్ ఇస్తే..దాన్ని అనచొక్కిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహాసమైంది

### అమలాపురం మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం, నవంబర్ 26, (చైతన్యరథం) : రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహాసమైందని అమలాపురం మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనంద రావు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశానుసారం రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలనా చూసి ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు గగ్గోలు పెడ్తున్నారని అందుకుగాను నిరసనగా శనివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమలాపురం నల్లవంతెన వద్ద రాజ్యాంగ రచయత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అమలాపురం మాజీ శాసన సభ్యులు మరియు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో నిరసన తో కూడిన లేఖతో నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతు నేడు రాష్ట్రంలో జగన్ అంబెద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం పరిహాసం అయిందని అన్నారు. జగన్ రెడ్డి పరిపాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అన్న పదానికి అర్ధమే మారిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లాడ స్వామి నాయుడు, తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, కర్రీ రామస్వామి, నల్లా స్వామి, బొర్రా వెంకటేశ్వరరావు, దున్నల దుర్గా, బండి రామకృష్ణ, వలవల శివరామ్, నల్లా మల్లీ, జయంతి సురేష్, ఒంటెద్దు బాబు, శ్రీపాతి వెంకటేశ్వరావు, అనుపోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఏరులై పారుతున్న మద్యానికి అడ్డుకట్ట పడదా?

- కల్తీ మద్యంతో ప్రాణాలు పోవాల్సిందేనా?
- తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష



తిరుపతి, నవంబర్ 26, (చైతన్యరథం): రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత సూచ నల ప్రకారం నియోజకవర్గ ఇన్చార్జి రామకృష్ణ సూచ న ప్రకారం పట్టణ రెండో వార్డులో తెలుగుమహిళలు పట్టణ అధ్యక్షుడు గంగాధరం, పట్టణ అధ్యక్షురాలు మాధవి, వార్డు అధ్యక్షుడు పెంచల వీరయ్యవార్డ్ అధ్య క్షురాలు సజ్జ మల్లీశ్వరి ఆధ్వర్యంలో తెలుగు మహిళల మాట మంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, రాష్ట్ర మహిళా కార్యదర్శి తుపాకుల కన్నెమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు రుద్రాక్షల కౌసల్యమ్మ హాజరయ్యి మహిళలతో మమేకమయ్యారు.

వార్డు మహిళలు మాట్లాడుతూ మద్యపాన నిషేధం అని బూటకపు మాటలు చెప్పి మా పుస్తెలు తెంపడం న్యాయమా జగన్‌రెడ్డిఅంటూ వాపోయ్యారు మహిళలు విడతల వారీ మద్యపాన నిషేధం అని విడతలవారీగా ఇళ్లల్లో మగవాళ్ళని అనారోగ్యంపాలు చేస్తున్నారన్నా రు.ఇష్టానుసారంగా అన్నిధరలు పెంచుకుంటూపోయి మా ఆదాయం పెరక్క అష్టకష్టాలు పాలవుతున్నాము. ఈవార్డులో కొంతమందిని తెలుగుదేశంపార్టీకి చెందిన వారివి పథకాలు కట్‌చేయడం కక్షపూరితంగా ప్రవ ర్తించడం పరిపాటయిందని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రధాన కార్య దర్శి సజ్జ వీర భాస్కర్,గిరి ప్రసాద్ ఐటిడిపి, తెలుగు యువత, పీ.గిరి ప్రసాద్,సబ్బా వీరయ్య, గజ్జల చెన్నకేశవులు నియోజక వర్గం(ఎస్సీ సెల్ అధ్యక్షులు) పార్వతమ్మ పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్న జగన్



నరసరావుపేట, నవంబరు 26(చైనత్యరథం): జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారని టీడీపీ యువనేత డాక్టర్ కోడెల శివరాం మండిపడ్డారు. జగన్‌రెడ్డి ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్ట బోయే చంద్రన్న ఆశయసాధన యాత్రకు సంఘీభా వంగా తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో చంద్ర న్న ఆశయ సాధన యాత్ర శనివారం నియోజకవర్గం లో జరిగింది. నకరికల్లు మండలం కండ్ల గుంట గ్రామం నుంచి నరసింగపాడు శివాలయం వరకు కార్యకర్తల జన సందోహం మధ్య అత్యంత అట్టహాసంగా జరిగింది. ముందుగా కండ్లకుంట పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శివరాం యాత్రను ప్రారంభించారు. యాత్ర జరుగుతున్నంత సేపూ తమ అభిమాన నాయకుడు తమ గ్రామానికి వస్తున్నాడని మేళతాళాలతో మహి ళలు, యువత ఎదురెళ్లి మంగళహారతులతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోడెల శివరామ్ మాట్లాడుతూ నమ్మిఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచావు జగన్‌రెడ్డి, మాకు ఇదేం కర్మ ధ్వజమెత్తా రు. నిన్ను ముఖ్యమంత్రిగా ఎన్నుకు న్నం దుకు తగిన బుద్ధి చెప్పావన్నారు. ఒక అవకాశం ఇవ్వమని కల్లబొల్లి మాటలు చెప్పి న జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచేశారని మండిపడ్డారు. సగటు మనిషికి కావలసిన నిత్యావసర సరుకు ధరలన్నీ ఆకాశాన్ని అంటాయని చెప్పారు. రాజకీయ కక్ష సాధింపుతో రాష్ట్రంలోని అన్ని గ్రామా ల్లో అభివృద్ధి కుంటుపడి పోయిందని, పేరుకే ప్రభుత్వ పథకాలని, హంగులు ఆర్భాటాలతో ప్రచారాలు చేస్తు న్నారే కానీ సామాన్య ప్రజలకు అందింది మాత్రం శూన్యమన్నారు. తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు శాసనసభ్యులుగా కొనసాగిన సమ యంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ట్లు తెలిపారు.ప్రస్తుత వైసీపీ పాలకులు, రాజకీయ కక్ష సాధింపుతో అభివృద్ధి అనే పదాన్ని పూర్తిగా మర్చి పోయారన్నారు.

# మంగళగిరిలో బాదుడే బాదుడు

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 26: మంగళగిరి పట్టణ 12వ వార్డు శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, నియోజకవర్గ వాణిజ్య విభాగపు అధ్యక్షులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, తెలుగుదేశం పార్టీ పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల నాగయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, మహిళా నాయకులు, మహిళా మిత్రులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వంలో పెరిగిన నిత్యవసర సరుకుల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీచేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, పట్టణ కార్యనిర్మాణ కార్యదర్శులు నల్గొండ పరమేశ్వరరావు, భైరబోయిన శ్రీనివాసరావు, నియోజకవర్గం టిఎన్ టీయుసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ ,కార్యనిర్వణ కార్యదర్శి చింతా వెంకటేశ్వరరావు, పట్టణ ఎస్సీ ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు, కార్య నిర్వాణ కార్యదర్శి వనమా సురేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి చిన్నారావు, షేక్ హుస్సేన్ కొత్తపేట, షేక్ కాసింబి, మల్లెల రఘురామయ్య , మల్లెల మంగా, వల్లెపు పద్మావతి, వేముల కోటేశ్వరమ్మ, తిరుమలకొండ మంగా, కుంచాల రమాదేవి, వేముల కోటమ్మ, కర్లగుంట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు



### విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్రం దానియేలు

విజయవాడ, నవంబర్ 26, (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయని, ఆయా ప్రభుత్వాలలో పరిపాలించిన ముఖ్యమంత్రులందరూ కూడ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుతూ వచ్చారని, కానీ జగన్‌పాలనలో అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని తెలుగుదేశంపార్టీ విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్రం దానియేలు విమర్శించారు. శనివారం ఉదయం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పటమట అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ విగ్రహానికి తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ సెల్ నాయకులు దానియేలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా జగన్ పాలనలో జరుగుతున్న అరాచకాలపై అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఇస్రం దానియేలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ,బిసిలకు అందించాల్సిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది ఎస్సీ మహిళలపై అత్యాచారాలు జరిగాయని, కొందరిని హత్యలు కూడా చేసినప్పటికీ నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా నిందితులను ప్రభుత్వమే కాపాడటం దారుణమన్నారు. భారతదేశ ప్రజల రక్షణ కొరకు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆంధ్రరాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తూ, ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నారన్నారు. నాడు ఎన్నో ఏళ్ళు కష్టపడి ఫ్రీడం ఫైటర్స్ నిర్మించిన వ్యవస్థలను నేడు పొలిటికల్ ఛీటర్ జగన్‌రెడ్డి సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు.

ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం పరిహాసం చేసి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసి, అనైతికమైన, అప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజలు, ప్రతిపక్షాల గొంతుకను అణచివేస్తున్నారన్నారు. దళిత రైతుల చేతులకు బేడీలు వేసి తీవ్రవాదులను లాక్కెళ్లినట్లు లాక్కెళ్లారన్నారు. దేశరక్షణ కోసం రూపొందించిన రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యేలా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా వైకాపా ప్రభుత్వానికి, జగన్మోహన్‌రెడ్డికి, మంత్రులకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కరు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌పార్టీ అధ్యక్షులు నర్రా కిషోర్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషా రాణి, దాసరి గాబ్రియేలు, రేపాకుల ప్రసాద్, దేవరపల్లి ఆంజనేయులు, కర్ణా కోటేశ్వరరావు, చెరుకూరి సాంబయ్య, వేల్పుల ప్రదీప్, మాదల చిన్నతల్లి, మోటుపర్తి లక్ష్మీ తదితరులు ఉన్నారు.



## తోపుదుర్తి చందు నోరు అదుపులో పెట్టుకో..!

### బత్తలపల్లి టిడిపి నేతల హెచ్చరిక

రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 26: తోపుదుర్తి చందూ... నోరు అదుపులో పెట్టుకో.. ఇలాగే వ్యవహరిస్తే మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శించారు. శనివారం బత్తలపల్లి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పరిటాల కుటుంబంపై రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చందు చేసిన విమర్శలపై వారు ఘాటుగా స్పందించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని వ్యక్తిగతంగా దూషిస్తావా.. ఇదేనా నీ సంస్కారం అంటూ ఆరోపించారు. తెదేపా హయాంలో రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో పరిటాల కుటుంబం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో జాకీ పరిశ్రమ తీసుకువస్తే మీ కారణంగా ఇక్కడి నుంచి వెళ్లిపోయిందని విమర్శించారు. మీకు చేతనైతే జాకీ పరిశ్రమను తీసుకురావాలని హితువు పలికారు. అంతేకాక ప్రజాస్వామ్యంలో ప్రజలకు సమాచారాన్ని చేరవేసే ఈనాడు.. ఆంధ్రజ్యోతి.. పత్రికలపై కూడా వైకాపా నేత చందు దూషించడం వారు తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన నిలబడే కమ్యూనిస్టు పార్టీలను కూడా వైకాపా నేతలు విమర్శించడం బాధాకరమన్నారు. చందు మాట్లాడిన మాటలపై పోలీసులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మరోసారి మా పార్టీ నేతలైన చంద్రబాబు నాయుడు, లోకేష్, పరిటాల కుటుంబంపై గాని వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో కన్వీనర్ నారాయణరెడ్డి, సురేంద్రనాయుడు, సుబ్బరాయుడు, జగ్గు, బీసీ సెల్ అధ్యక్షుడు సూరి, కేశవ, నాగభూషణ, రంగనాయుడు, మోహన, శ్రీనివాసులు, వెంకట్ రాముడు, శివయ్య, మారుతి గౌడ్, సాంబ, సదానంద, రవి, చంద్రశేఖర్ గౌడ్, రామకృష్ణ శివయ్య పాల్గొన్నారు.

## అనంతపురంలో మాటమంతీ

అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 26: అనంతపురం నగరం 2,9,10వ డివిజన్లలో నగరమహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి ఆధ్వర్యంలో మాటమంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ మహిళలతో కలిసి మాట్లాడారు. గత మూడున్నర సంవత్సరాల నుంచి రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు గురించి మహిళానేతలు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపానం నిషేధం అని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సరళ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి తేజస్విని, రాష్ట్ర కార్యదర్శి హసీనా బేగం, జిల్లా మహిళానేతలు క్రిష్ణవేణి, వసుంధర, మహేశ్వరి కవిత, కంటాదేవి, నగర మహిళల నాయకురాలు సుజాతమ్మ, శంకరమ్మ కవిత, వెంకటలక్ష్మి, వరాలమ్మ, గౌరీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




పౌరుల స్వేచ్ఛకు భంగం
ఉద్యోగులకు శాపం
పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం
కోర్టులపై దాడులు
తిరుపతిలో
NEWS
ఎన్నికల ప్రక్రియ అవహేళన
మీడియాపై ఉక్కుపాదం
రాజ్యాంగ దినోత్సవం చేసుకునే అర్హత జగన్ రెడ్డికి ఉందా?